ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 01 సంచిక -359 పేజీలు - 08 వెల - 06/- శనివారం 5 ఏప్రిల్ 2025

## వక్ఫ్ బిల్లుపై సుప్రీంకోర్టుకు కాంగ్రెస్, మజ్లిస్

సుప్రీంకోర్టును ఆశ్రయించిన కాంగ్రెస్ ఎంపీ, మజ్లిస్ అధినేత అసదుద్దీన్

ఈ బిల్లు వక్ఫ్ ఆస్తులు, వాటి నిర్వహణపై ఏకపక్షంగా ఉందన్న ఎంపీలు

ముస్లిం సమాజానికి చెందిన మతపరమైన స్వయంప్రతిపత్తిని దెబ్బతీస్తుందని పేర్కొన్న ఎంపీలు


2లో

## హిందువుల రక్షణపై దృష్టి పెట్టండి

### బంగ్లా నేతకు ప్రధాని మోడీ సూచన

బ్యాంకాక్,ఏప్రిల్ 4, (రిపబ్లిక్ న్యూస్): బంగ్లాదేశ్‌లో హిందువుల రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని భారత్ కోరింది. ఈ మేరకు థాయిలాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాధినేత యూనస్‌తో భేటీలో నిర్మొహమాటంగా ఈ విషయం చెప్పారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి మహ్మద్ యూనస్, భారత ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. థాయ్‌లాండ్ బ్యాంకాక్‌లో 6వ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశంలో ఇరువురు నాయకులు సమావేశమయ్యారు. మిగతాది 2లో...



## రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్

26 జిల్లాల్లోని ప్రధాన రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు

స్లాట్ విధానం ప్రారంభించిన మంత్రి అనగాని సత్యప్రసాద్


2లో

# ప్రతి నియోజకవర్గానికీ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి

### ఆరోగ్య శాఖపై సమీక్షలో చంద్రబాబు

100 నుంచి 300 పడకలతో ఏర్పాటు

పీపీపీ పద్ధతిలో నిర్మాణానికి చర్యలు

గేట్స్ ఫౌండేషన్ సహకారంతో అత్యుత్తమ వైద్య సేవలు

అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్టు ఏర్పాటు

కొత్తగా 13 డ్రగ్ డీ-ఎడిక్షన్ సెంటర్లు

అమరావతి, ఏప్రిల్ 4, (రిపబ్లిక్ న్యూస్):
రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోనూ 100 నుంచి 300 పడకల సామర్థ్యంతో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మించేలా కార్యాచరణ ప్రారంభించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో వైద్యసేవల్ని మరింత విస్తృతం చేయాలని సూచించారు. మిగతాది 2లో...



## మద్యం స్కామ్ కేసులో కసిరెడ్డికి చుక్కెదురు

పిటిషన్‌ను డిస్మిస్ చేసిన హైకోర్టు



అమరావతి,ఏప్రిల్ 4, (రిపబ్లిక్ న్యూస్):
మద్యం స్కాం కేసులో సీఐడీ నోటీసులను సవాలు చేసిన కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి ఏపీ హైకోర్టులో చుక్కెదురైంది. సీఐడీ నోటీసులను సవాలు చేస్తూ కసిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. తొందర పాటు చర్యలు తీసుకోకుండా సీఐడీకి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వటానికి కూడా హైకోర్టు నిరాకరించింది. మిగతాది 2లో...

## ఆంధ్రప్రదేశ్ చేపడుతున్న ప్రాజెక్టులపై సుప్రీంకోర్టుకు వెళతాం

### : ఉత్తమ్ కుమార్ రెడ్డి

నిబంధనలకు విరుద్ధంగా, ఏకపక్షంగా ప్రభుత్వం వెళుతోందని విమర్శ

రాయలసీమ ఎత్తిపోతల, బనకచర్లతో తెలంగాణకు నష్టంలఏపీ తీరుతో సాగునీరు, తాగునీటికి ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన


2లో

## సచివాలయంలో అగ్ని ప్రమాదం..

ప్రమాదస్థలాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు

సచివాలయంలోని రెండో బ్లాక్‌లో అగ్ని ప్రమాదం

బ్యాటరీలు ఉంచే ప్రాంతంలో చెలరేగిన మంటలు

ప్రమాదంపై అధికారులను అడిగి తెలుసుకున్న సీఎం


2లో

## ఏపీలో 38 మార్కెట్ కమిటీలకు చైర్మన్ల ప్రకటన

అమరావతి,ఏప్రిల్ 4, (రిపబ్లిక్ న్యూస్):
రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల పంపకం కొనసాగుతోంది. ఇటీవల 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటించగా, ఈరోజు మరో 38 కమిటీలకు ప్రభుత్వం నియామకాలు చేసింది. ఇందులో 31 టీడీపీకి, 6 జనసేనకు, ఒకటి బీజేపీకి దక్కింది. త్వరలోనే మిగతా కమిటీలకు ఛైర్మన్లను ప్రకటిస్తామని కూటమి ప్రభుత్వం వెల్లడించింది. కాగా, రాష్ట్రవ్యాప్తంగా 218 మార్కెట్ కమిటీలు ఉన్నాయి.

# నా పోటీ సీఎం చంద్రబాబుతోనే

ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన లోకేశ్

రెండోరోజూ కొనసాగిన మనిల్లు కార్యక్రమం

పలువురు లబ్దిదారులకు పట్టాలు పంపిణీ

అమరావతి,ఏప్రిల్ 4, (రిపబ్లిక్ న్యూస్): నా పోటీ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే' అంటూ విద్య, ఐటీ–, ఎలక్ట్రానిక్స్ శాఖల నారా లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు మన ఇల్లు – మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా నీరుకొండ గ్రామానికి చెందిన 99 మందికి, రత్నాల చెరువుకు చెందిన 199 మందికి శాశ్వత ఇంటి పట్టాలను మంత్రి లోకేష్ పంపిణీ చేవారు. మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో మన ఇల్లు మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు శాశ్వత ఇంటి పట్టాలను మంత్రి లోకేష్ అందజేశారు. మిగతాది 2లో...



## ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం పాలసీ

జీవన ప్రమాణాలు పెంచే విధంగా మన విద్యా విధానం ఉండాలి: రేవంత్ రెడ్డి

విద్యాశాఖ అధికారులకు ఆదేశం


2లో

# విద్యార్థుల దగ్గర నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న క్లస్టర్ యూనివర్సిటీ

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 4 ర (రిపబ్లిక్ న్యూస్)**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర అధ్యక్ష కార్యదర్శులు అబూబకర్, సాయి ఉదయలి మాట్లాడుతూ క్లస్టర్ యూనివర్సిటీ కింద ఉన్న సిల్వర్ జూబ్లీ ,కె.వి.ఆర్ మహిళ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల( ఫర్ మెన్ ) కాలేజీలలో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల దగ్గర నుంచి ఇంటెన్షిప్ పరీక్ష ఫీజు అని చెప్పి అధిక డబ్బులు వసూలు చేస్తున్నారు. డిగ్రీ మూడవ సంవత్సరంలో ఆరవ సెమిస్టర్ కి రాతపూర్వకమైనటువంటి పరీక్ష ఏమి ఉండదు కేవలం ఇంటెన్షిప్ మాత్రమే ఉంటుంది. ఇంటర్ షిప్ సంబంధించి ఎటువంటి రాతపూర్వకమైనటువంటి పరీక్ష ఉండదు అయితే క్లస్టర్ యూనివర్సిటీ కింద ఉన్న మూడు కాలేజీలకి సర్కులర్ జారీ చేసి విద్యార్థుల దగ్గర నుంచి 700 పైగా డబ్బులు వసూలు చేస్తున్నారు. విద్యార్థులు వెళ్లి మేము పరీక్షలు రాయడం లేదు కదా డబ్బులు ఎందుకు కట్టాలని




రిజిస్టర్ ని అడిగితే ఎటువంటి సమాధానం చెప్పకుండా. రిజిస్టర్ గారు క్లస్టర్ యూనివర్సిటీ డెవలప్మెంట్ కోసం మేము విద్యార్థుల దగ్గర నుంచి డబ్బులు వసూలు చేస్తున్నామని చెప్పడం జరిగిందన్నారు. రిజిస్టర్ గారు ప్రభుత్వం దగ్గర నుంచి నిధులు తెచ్చుకొని క్లస్టర్ యూనివర్సిటీ అభివృద్ధి చేయాలి. కానీ ప్రభుత్వాన్ని అడగలేక పేద విద్యార్థుల దగ్గర నుంచి అధిక మొత్తంలో ఫీజుల పేరుతో డబ్బులు వసూలు చేయడం సిగ్గుచేటు. అదేవిధంగా పరీక్ష ఫీజు కట్టకపోతే మీకు సర్టిఫికెట్లు ఇవ్వము ఎవరికి చెప్పుకుంటారో చెప్పకండి అన్నట్టు రిజిస్టర్ గారు మాట్లాడుతున్నారు. మూడు కాలేజీల్లో చదువుతున్నటువంటి విద్యార్థులు భయాందోళన చెంది ఫీజు కట్టే పరిస్థితి క్లస్టర్ యూనివర్సిటీ సిబ్బంది విద్యార్థులపై ఒత్తిడి గురి చేస్తున్నారు. విద్యార్థుల దగ్గర్నుంచి వసూలు చేసిన డబ్బులను తిరిగే విద్యార్థులకు ఇవ్వకపోతే పరిస్థితులు వేరేలా ఉంటాయని తెలియజేస్తున్నాము. పరిస్థితులు చేయి జారితే పరిణామాలు వేరే విధంగా ఉంటాయి . అదేవిధంగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గా విద్యార్థులకు అండగా ఉండి విద్యార్థుల న్యాయమైన సమస్య పరిష్కారం అయ్యేంతవరకు విద్యార్థుల పక్షాన ఉండి పోరాటం కొనసాగిస్తామని క్లస్టర్ యూనివర్సిటీకి ఇతర సిబ్బందికి హెచ్చరిస్తున్నాము. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర సహాయ కార్యదర్శి పృథ్వీ నగర కమిటీ సభ్యులు హరి, మురళి పాల్గొన్నారు.

# వ్యర్థాలను మురుగు కాలువలు వెయ్యొద్దు

- మురుగు వ్యవస్థకు తీవ్ర ఆటంకం
- ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి హానికరం
-నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు








కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 04-( రిపబ్లిక్ న్యూస్) నగర ప్రజలు తమ గృహాల్లో, వాణిజ్య సముదాయాల్లో వెలువడే వ్యర్థాలను మురుగు కాలువల్లో వేయొద్దని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు కోరారు. శుక్రవారం ఆయన మునగాలపాడు, గాంధీనగర్, బంగారుపేట, తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మురుగు కాలువల్లో వ్యర్థాలు వేయడం వల్ల అనేక అనర్థాలు ఏర్పడతాయని, అది మురుగు వ్యవస్థకు తీవ్ర ఆటంకం కలుగుతుందని పేర్కొన్నారు. ప్లాస్టిక్, మెడికల్, గాజు, మొబైల్ స్క్రీన్ గార్డులు వంటి వ్యర్థాలను మురుగు కాలువల్లో వేయడం వల్ల అవి కింది భాగంలో పేరుకుపోయి, దోమలు, ఇతర క్రిములు పెరిగి వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా మురుగు నీరు ప్రవాహానికి ఆటంకం కలుగుతుందని, వర్షాలు పడినప్పుడు మురుగునీరు ఇళ్లలోకి చేరుతాయని, ఆ దుర్వాసనతో పరిసరాల ప్రజలు అనారోగ్యం పాలవుతారన్నారు. వైద్య సంబంధిత సిరంజీ, గాజు మందుల సీసాలు, గాజు ముక్కలు, ఇతర వైద్య పరికరాల వ్యర్థాలను తొలగించే క్రమంలో పారిశుద్ధ్య కార్మికుల చేతులకు అవి గుచ్చుకొని హెపటైటిస్-ఏ వ్యాధి సోకుతుందని, ప్లాస్టిక్, మొబైల్ స్క్రీన్ గార్డ్, ఎలక్ట్రిక్ వంటి వ్యర్థాలు పర్యావరణానికి హానికరం అని, అవి జంతువుల ఆరోగ్యానికి సైతం ముప్పు కలిగిస్తుందని పేర్కొన్నారు. కావున నగర ప్రజలు విజ్ఞతతో నగపాలకకు సహకరించాలని, వ్యర్థాలను మురుగు కాలువల్లో వెయ్యొద్దని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కే.విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, డిఈఈలు గిరిరాజు, మనోహర్ రెడ్డి, ట్రైనీ ఏఈ ఖాసిం పారిశుద్ధ్య తనిఖీదారులు వలి, జిలానీ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల సబ్ డివిజన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమలు

## నంద్యాల సబ్ డివిజన్ ఎస్పీ మంద. జావళి



**నంద్యాల క్రైం, ఏప్రిల్ 4, (రిపబ్లిక్ న్యూస్):**
సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్లు అనగా నంద్యాల టౌన్ లోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో మహనంది, బండిఆత్మకూరు, గోస్పాడు, పాణ్యం, గడివేముల పోలీస్ స్టేషన్ ల పరిధిలో సెక్షన్ 30 పోలీసు యాక్ట్ అమలులో ఉన్నందున ఎవరైనా గానీ ఏవైనా సభలు, సమావేశాలు,ర్యాలీలు, ఉత్సవాలు , ధర్నాలు ,రాస్తారోకోలు నిర్వహించుకోదలచిన వారు తప్పనిసరిగా పోలీస్ వారి అనుమతి తీసుకోవాలన్నారు. సభలు, ఊరేగింపులు, బహిరంగ సభలను నియంత్రించకపోతే, శాంతిభద్రతలకు భంగం వాటిల్లడంతోపాటు ప్రజాజీవనానికి ప్రమాదం, ప్రజా ఆస్తులకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది.కావున పై పేర్కొన్న షరతులకు సంబంధించిన ఏదైనా ఉల్లంఘన చట్టవిరుద్ధంగా పరిగణించబడుతుంది మరియు ప్రాసిక్యూషన్‌కు బాధ్యత వహించవలసి ఉంటుంది, పోలీసు చట్టంలోని 30 సెక్షన్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో సైనిక సంక్షేమ శాఖకు విరాళం



**పాణ్యం, ప్రతినిధి, ఏప్రిల్ 4,,ప్రజా రిపబ్లిక్ న్యూస్,**
స్థానిక శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో సైనిక సంక్షేమ శాఖకు విరాళం అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. యమ్ వి సుబ్రమణ్యం తెలిపారు. భారత సైనికుల సంక్షేమం మరియు వారి కుటుంబాలకు వివిధ సేవలు, సౌకర్యాలు, మరియు సహాయక కార్యక్రమాలను అందించడానికి విరాళాలు సేకరించినట్లు తెలిపారు. అంత మాత్రమే కాకుండా విరామ సైనిక ఉద్యోగులు, వారి విధవరండ్రాయిన భార్యలు మరియు వారిపై ఆధారపడుచున్నటువంటి వారి అభివృద్ధికై చేయూతనిస్తున్నట్లు తెలియజేశారు. సైనిక సంక్షేమం ద్వారా, సైనికులు మరియు వారి కుటుంబాలకు అనేక రకాల ప్రయోజనాలు లభిస్తాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి కళాశాల యజమాన్యం మరియు విద్యార్థులు ఎప్పుడూ ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వెల్ఫేర్ కమిటీ కోఆర్డినేటర్ ఏ జి,వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి నాగరాజు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలి

## వైసీపీ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు టిఎండి ఫిరోజ్ డిమాండ్

## కర్నూల్ లో మైనార్టీలు నిరసన



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 4 (రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు వక్ఫ్ బోర్డ్ బిల్లును వెంటనే రద్దు చేయాలని వైసిపి మైనార్టీ జిల్లా అధ్యక్షుడు టిఎండి ఫిరోజ్ డిమాండ్ చేశారు. కర్నూలులో జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి ఆదేశాలతో కర్నూల్ లో శుక్రవారం మైనారిటీలతో కలిసి వక్ఫ్ సవరణ బిల్లు పై నిరసన తెలిపారు. ఇందులో మతపెద్దలు వక్ఫ్ బిల్లుని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారని టీఎండీ ఫిరోజ్ తెలిపారు.కూటమి ప్రభుత్వం ముస్లింలను ద్రోహం చేసిందని... చరిత్రలో ముస్లిం ద్రోహిగా చంద్రబాబు నిలిచిపోతారని ఆయన అన్నారు.జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఉన్న ముస్లింలతో కలిసి త్వరలో నిరసన కార్యక్రమాలు చేపడతామని టీఎండీ ఫిరోజ్ తెలిపారు.ఈ కార్యక్రమములో వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా మైనారిటీ అధ్యక్షుడు టిఎండి.ఫిరోజ్,అన్వర్, సోహైల్ , ఇమ్తియాజ్ , గఫూర్, షైక్ష , ఘౌస్ , మొహమ్మద్, సమీర్ మరియు మతపెద్దలు పాల్గొన్నారు.

# టెలికామ్ వినియోగదారులకు మెరుగైన సేవలే ట్రాయ్ లక్ష్యం

## ట్రాయ్ కాగ్ సభ్యులు బత్తుల సంజీవరాయుడు

**పాములపాడు , ఏప్రిల్ 4 , రిపబ్లిక్ న్యూస్:**
టెలికామ్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే ట్రాయ్ లక్ష్యమని ట్రాయ్ కాగ్ సభ్యులు డాక్టర్ బత్తుల సంజీవరాయుడు తెలిపారు. ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టెలికం వినియోగదారుల అవగాహన సదస్సు పిఎస్-ఎస్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెలికామ్ నియంత్రణ ప్రాధికార సంస్థ ట్రాయ్ ప్రధాన బాధ్యతల్లో సెల్ వినియోగదారుల ప్రయోజనాలను సంరక్షించడం ఒకటి అన్నారు. మెరుగైన టెలికామ్ సేవలు అందించడం కోసం సెల్ కంపెనీలు అయిన జియో, ఎయిర్టెల్ , బిఎస్ఎన్ఎల్ , వోడాఫోన్ మొదలగు కంపెనీల సేవలపై నిబంధనలు , ఆదేశాలు , పర్యవేక్షణ ఎప్పటికప్పుడు ఉత్తర్వులను జారీ చేస్తుందని పేర్కొన్నారు. టెలికామ్ రంగంలో అమలు చేసిన ఆర్థిక సంస్కరణల ద్వారా 110 కోట్ల మంది వినియోగదారులు మనదేశంలో మెరుగైన సేవలు




ట్రాయ్ ద్వారా పొందుతున్నారన్నారు. వివిధ టెలికామ్ సేవలు మరియు కేబుల్ టీవీ సేవలు నాణ్యతా ప్రమాణాలను సమర్థవంతంగా రూపొందించి వాటిని పటిష్టంగా అమలు చేయటానికి కేంద్ర ప్రభుత్వం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ట్రాయ్ అనే స్వతంత్ర నియంత్రణ సంస్థను రూపకల్పన చేసి అమలులోకి తెచ్చిందని చెప్పారు. అంతేకాక ట్రాయ్ నిబంధనల ప్రకారము, టారిఫ్ సిస్టం , వ్యాపార ప్రకటనల నిశిద్ధం , సేవల నాణ్యత ప్రమాణాలు , మొబైల్ నంబర్ పోర్టబుల్టి , సౌకర్యం విలువతో కూడిన సేవలు, రక్షణ , వినియోగదారుల హక్కులు మరియు మొబైల్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే ట్రాయ్ ఆవిర్భావ ఆశయం అన్నారు. ప్రస్తుత తారీఫ్ ఇతర కంపెనీల కంటే తక్కువగా బిఎస్ఎన్ఎల్ ఉండడమే కాక బిఎస్ఎన్ఎల్ లో కూడా 4 జీ సేవలు రావడం ద్వారా వినియోగదారులు బిఎస్ఎన్ఎల్ వైపు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మహమ్మద్ గౌస్, బిఎస్ఎన్ఎల్ వెంకటేశ్వర్లు, జెటిఓ , నంద్యాల జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు అమీర్ భాష , అడ్వకేట్ రఘురామిరెడ్డి , బ్రహ్మానంద ఆచారి, నార్ల ప్రకాశం , ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , బి ఆర్ నిర్మల ఫౌండేషన్ అధ్యక్షులు రాజరత్నం, ఎన్జీవో వెంకటేశ్వర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవియన్స్ డే

## సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

## నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా





**నంద్యాల క్రైం, ఏప్రిల్ 4, (రిపబ్లిక్ న్యూస్):** పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న 10 మంది పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్స్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కరానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిర్భయంగా తెలియజేసుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. విధినిర్వహణలో సిబ్బంది సతమత పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియచేశారు.

## సెకి విద్యుత్ ఒప్పందం, యూజర్స్ చార్జీలు రద్దు చేయాలి

# అమెరికాలో నమోదైన కేసుపై ప్రభుత్వం స్పందించాలి

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ







**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 04(రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రప్రభుత్వం సెకి విద్యుత్ ఒప్పందం, ప్రజలకు బారమైన యూజర్స్ చార్జీలు వెంటనే రద్దుచేయాలని సీపీఐ రాష్ట్రకార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం నగర శివారుల్లో ఉన్న ఏపీఈఆర్సీ కార్యాలయంలో యాక్సస్ఎనర్జీ 400 మెగావాట్ల విద్యుత్ ఎస్సీడీపీఎల్ కొనుగోలు ఒప్పందంపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఆయన చైర్మెన్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదానితో రాజస్తాన్ నుండి ఇక్కడకు విద్యుత్ సరఫరా చేయుటకు ఒప్పందం కుదుర్చుకోవడం దారుణమన్నారు. ఈ ఒప్పందం వలన రాష్ట్ర ప్రజలపై 25 ఏళ్లల్లో రూ.1.20 లక్షల కోట్ల రూపాయల భారం పడుతుందన్నారు. విద్యుత్ యూనిట్ 25 ఏళ్ల తరువాత రూ. 6.25 పైసలు పడుతుందన్నారు. ఏపీలో సోలార్ విద్యుత్ అవకాశం ఉంటే ఆనాడు ప్రభుత్వం ఆదానితో ఎందుకు ఒప్పందం చేసుకోవాలసి వచ్చిందని ప్రశ్నించారు. ఈ ఒప్పందం కోసం ఆదానితో రూ.1750కోట్ల లంచం తీసుకున్నట్లు అమెరికాలో కేసు నమోదు అయిందని, ఆదానికి అమెరికా కోర్టు నోటీసులు ఇచ్చిందన్నారు. ఏపీలో ఇన్ని వసతులు ఉంటే రాజస్తాన్ నుండి విద్యుత్ తీసుకోవడమేమిటని ప్రశ్నించారు. 2021లో గుజరాత్ రాష్ట్రం యూనిట్ రూ.1.99 పై ఇస్తుంటే రాజస్థాన్ తో యూనిట్ రూ.2.49పై ఏపీ ఎందుకు ఒప్పందం చేసుకోవాల్సి వచ్చిందో చెప్పాలన్నారు. ఇది అతిపెద్దస్కాం అని వెంటనే దీనిని రద్దుచేయాలన్నారు. ఎన్నికల ముందు దీనిపై ఏపీ హైకోర్టులో ప్రస్తుత ఆర్థిక మంత్రి పయ్యావులకేశవ్ కోర్టులో కేసు వేశారని అధికారంవచ్చిన తరువాత పట్టించు కోకపోవడం దారుణమన్నారు. సీపీఐ తరుపున మేము కేసు వేశామన్నారు. ఏపీఈఆర్సీ పరువు కాపాడాలని, వెంటనే సెకి ఒప్పందం రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు అప్పటి ప్రభుత్వం ఇష్టాను సారంగా వేసిన యూజర్స్చార్జీలు తమ ప్రభుత్వం వస్తే విద్యుత్ చార్జీలు పెంచమని, యూజర్స్ చార్జీలు తగ్గిస్తామన్న చంద్రబాబునాయుడు సెకి ఒప్పందం వెంటనే రద్దుచేయాలని, యూజర్స్చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఏపీఈఆర్సీ చైర్మెన్ వీవీఆర్ రెడ్డికి సమస్యలు వివరించి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య, నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షకార్యదర్శులు గిడ్డమ్మ, శ్రావణి, నగర కార్యదర్శి భారతి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అద్యక్షులు సోమన్న, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు వెంకటేష్, ఆటోవర్కర్స్ యూనియన్ నాయకులు ఈశ్వర్, క్రిష్ణారెడ్డి, నల్లన్న, రాముడు, కుమార్, మల్లిఖార్జున, రామాంజినేయులు, ప్రభాకర్ సీపీఐ, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధి నగర్ నందు గల పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి




**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 04 (రిపబ్లిక్ న్యూస్):** న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ఇందిరా గాంధి నగర్ నందు గల పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను మైంటైన్ చేయడం లేదని గుర్తించి అక్కడి నిర్వాహకురాలిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ ఉండే ప్రతిఒక్కరిని వారికి అందించే భోజన వసతి సదుపాయాలను, వైద్య సదుపాయల గురించి అడుగగా అక్కడ ఉండే వారు జడ్జి అక్కడి సౌకర్యాలు బాగా లేవని తెలిపారు. వారికీ వుండే చట్ట పరమైన హక్కుల గురించి వివరించారు. అనంతరం జడ్జి సంబధిత అధికారులతో మాట్లాడి అక్కడి సౌకర్యాలను మెరుగు పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ నిర్వాహకురాలు శకుంతల తదితరులు పాల్గొనారు.

## చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ను సందర్శించిన న్యాయమూర్తి




**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 04 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి కర్నూలు నందు గల చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ని తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారు పిల్లల సంరక్షణ మరియు రక్షణ కొరకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షిం చారు. వదిలి వేయ భడిన పిల్లల పునరావాసం కోసం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లల కు సంభందించిన ఫిర్యాదులు మరియు కేసులను విచారించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ జుబేదా బేగం, మెంబర్స్, న్యాయవాది లక్ష్మి నారాయణ ఆయా సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ‘ట్రేడ్ లైసెన్స్’ ఫేక్ కాల్స్ నమోద్దు

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 04-(రిపబ్లిక్ న్యూస్)**



కర్నూలు నగరపాలక సంస్థకు సంబంధించి ట్రేడ్ లైసెన్స్ రుసుములను చెల్లించాలని కొందరు అజ్ఞాత వ్యక్తులు వాణిజ్య దుకాణదారులకు కాల్స్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటి నుండి వాణిజ్య దుకాణదారులు జాగ్రత్తగా ఉండాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నగరంలో వాణిజ్య దుకాణదారులు తమకు సుపరిచితుమైన శానిటేషన్ ఇంస్పెక్టర్, శానిటేషన్ సెక్రటరీ, మేస్త్రిల ద్వారా మాత్రమే ట్రేడ్ లైసెన్స్ రుసుములను చెల్లించి, రశీదు పొందాలని సూచించారు. ?o9163043267277? ఈ నెంబర్ లేదా ఇతర ఏ నెంబర్‌తోనైనా అజ్ఞాత వ్యక్తులు కాల్ చేసి, తాము మున్సిపల్ అధికారులమని చెబితే దానిని నమ్మొద్దని, తొందరపడి ఫోన్‌పే, గూగుల్ పే వంటి లావాదేవీలు సైతం చేయొద్దని పేర్కొన్నారు. ఏదైన అటువంటి కాల్స్ వస్తే నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్ధారించుకోవాలని కమిషనర్ దుకాణదారులను కోరారు.

### జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో

## ట్రాఫిక్ సిబ్బందికి సమ్మర్ కిట్ల అందజేత

### సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత



**నంద్యాల క్రైం, ఏప్రిల్ 4, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో శుక్రవారం సిబ్బంది సంక్షేమం కోసం వేసవి కాలంలో ట్రాఫిక్ సిబ్బంది ట్రాఫిక్ పాయింట్స్ లలో మండుచున్న ఎండల్లో వేసవి తాపానికి తట్టుకొని సమర్థవంతంగా విధులు నిర్వహించడానికి, ఎండ వేడిమి వలన ఎలాంటి అనారోగ్య సమస్యలు, వడదెబ్బ తగలకుండా ఉండేందుకు నంద్యాల కాత్యాయని మెడికల్ స్టోర్, సెవెన్ హిల్స్ హాస్పిటల్ చైర్మన్ మారుతి కుమార్ సౌజన్యంతో సిబ్బందికి నాణ్యమైన మిల్టన్ సెల్లో వాటర్ బాటిల్,కళ్ళజోడు, క్యాప్, సన్ స్క్రీన్ క్రీమ్, ఎలక్ట్రోల్ ప్యాకెట్స్ ను వాటిని క్యారీ చేయడానికి బ్యాగ్ ను నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ట్రాఫిక్ సిబ్బందికి అందజేయడం జరిగింది. ఈ కిట్లను అందజేసిన కాత్యాయని మెడికల్ స్టోర్, సెవెన్ హిల్స్ హాస్పిటల్ చైర్మన్ మారుతి కుమార్ కి నంద్యాల పోలీస్ శాఖ తరపున ఎస్పీ ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సెవెన్ హిల్స్ హాస్పిటల్ చైర్మన్ మారుతి కుమార్, సెవెన్ హిల్స్ హాస్పిటల్ డైరెక్టర్ సుధా మోహన్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా, సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మన్న, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## మగ్గం వర్క్ శిక్షణ కార్యక్రమం





ఓర్వకల్లు ఏప్రిల్ 4, (రిపబ్లిక్ న్యూస్):
పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం కాలువ గ్రామంలో పొదుపు లక్ష్మి ఐక్య సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మగ్గం వర్క్ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే చరిత రెడ్డి ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విజిబుల్ పోలీసింగ్ పెంచడం... రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యం.

### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్






**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 0 4 (రిపబ్లిక్ న్యూస్)** డ్రంకన్ డ్రైవ్ , ఒపెన్ డ్రింకింగ్ పై జిల్లాలో కొనసాగుతోన్న పోలీసుల చర్యలు, బహిరంగ ప్రదేశాలలో చట్టవ్యతిరేక కార్యకలాపాలపై గట్టి నిఘా. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా క్షుణ్ణంగా వాహనాల తనిఖీలు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు నేర నివారణే లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నారు. విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజల్లో భద్రత భావం పెంపొందించడం , రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా కర్నూలు పోలీసులు చర్యలు చేపట్టారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టారు. ద్విచక్రం నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలియజేస్తున్నారు. రోడ్డు భద్రతా నిబంధన ఉల్లంఘనలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. గత నెల (మార్చి) లో డ్రంకన్ డ్రైవ్ కేసులు 702 నమోదు చేశారు. ఒక్కొక్కరి పై రూ. 3 వేల జరిమానా విధించారు. ఓపెన్ డ్రింకింగ్ కేసులు 1,753 నమోదు చేశారు. ఒక్కొక్కరి పై రూ. 1,000/- జరిమానా విధించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల పై , బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారి పై నిరంతరం గట్టి నిఘా కొనసాగుతో%శీ%ది. గ్రామాలను సందర్శించి సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలని ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. డిజిటల్ అరెస్టు, జాబ్ ఫ్రాడ్స్ , కెవైసి మరియు ఓటిపి మోసాలు, పెట్టుబడి మోసాలు , కోరియర్ ఫ్రాడ్స్, ఆధార్ కార్డు లింకప్, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు బ్లాక్ అయిందని, లింకు వస్తుంది క్లిక్ చేయాలని, తెలియని లింకుల పై క్లిక్ చేయరాదని తెలియజేస్తున్నారు. సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే గంటలోపే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలని, సైబర్ క్రైమ్ పోర్టల్ cybercrime.gov.in లో నమోదు చేయాలని తెలియజేస్తున్నారు.
స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసు అధికారులను సంప్రదించి సైబర్ నేరం జరిగిన వివరాలను తెలియజేయాలని అవగాహన కల్పిస్తున్నారు.

## ఓర్వకల్లు విమానాశ్రయం లో ప్రయాణికుల అవసరాల మేరకు ఏర్పాట్లు చేయండి.

### .జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య.




**కర్నూలు, ప్రతినిధి ఏప్రిల్ 04(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ లో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జాయింట్ కలెక్టర్ బి.నవ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాలులో ఏరోడ్రోమ్ కమిటీ, ఎయిర్ ఫీల్డ్ ఎన్విరాన్మెంట్ కమిటీ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ లో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఏర్పోర్ట్ డైరెక్టర్ విద్యా సాగర్ ను ఆదేశించారు. ఎయిర్పోర్ట్ ఆవరణంలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అందులో పండ్లను ఇచ్చే చెట్లు లేకుండా చూడాలని కోరారు. జిల్లా అధికారులు అందరూ ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ కు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని జాయింట్ కలెక్టర్ కోరారు. ఎయిర్పోర్టులోని చెత్త ను గతంలో లాగా డంప్ యార్డు ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఓర్వకల్లు ఎంపీడీవో కు సూచించారు.ఈ సందర్భంగా ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ 2024 సంవత్సరం లో ఏర్పోర్ట్ నందు యాంటీ హైజాక్ మరియు బాంబు బెదిరింపు కు చెందిన మాక్ డ్రిల్ నిర్వహించుకున్నామని జాయింట్ కలెక్టర్ కు తెలియజేశారు.ఈ సమావేశానికి ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్, డి ఎం అండ్ హెచ్ ఓ శాంతి కల, కర్నూలు డి ఎస్ పి బాబు ప్రసాద్, ఐబి డి ఎస్ పి మధు ,ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డి, డిడి మైన్స్ రవిచంద్ర, ఎలక్ట్రికల్ డి ఈ శేషాద్రి, ఎంపీడీవో శ్రీనివాసులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## క్లస్టర్ యూనివర్సిటీ సిల్వర్ సెట్ 2025 నోటిఫికేషన్ విడుదల

### రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 04 (రిపబ్లిక్ న్యూస్)**
క్లస్టర్ యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు నిర్వహించే అర్హత పరీక్ష సిల్వర్ సెట్ 2025 నోటిఫికేషన్ ను క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు, సిల్వర్ జూబ్లీ కళాశాల ప్రిన్సిపాల్ వివిఎస్ కుమార్, డాక్టర్ మహమ్మద్ వాహిద్ లు శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఛాంబర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కర్నూలులోని సిల్వర్ జూబ్లీ కో ఎడ్యుకేషన్ ప్రభుత్వ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల 2025 విద్యా సంవత్సరానికి వివిధ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు సిల్వర్ సెట్ 2025 నోటిఫికేషన్ ను విడుదల చేశామని తెలిపారు.
ఏపీ రీ ఆర్గనైజేషన్ ఆక్ట్ ప్రకారం ఈ విద్యా సంవత్సరం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన విద్యార్థులకు ఉచిత బోధన, భోజన, వసతిని ప్రభుత్వమే కల్పిస్తుందని వెల్లడించారు. సిల్వర్ సెట్ 2025 దరఖాస్తులకు ఏప్రిల్ 6 నుండి 30వ తేదీ దాకా ఆన్లైన్ ద్వారా స్వీకరించనున్నారు. మే 18న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే అర్హత పరీక్షకు ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన జిల్లా కేంద్రాలతో పాటు కర్నూలు జిల్లాలో రెండు సెంటర్లను ఏర్పాటు చేశామన్నా రు. సిల్వర్ జూబ్లీ కళాశాలలో ప్రవేశం పొందేందుకు 280 మంది విద్యార్థినీ విద్యార్థులకు అవకాశం ఉంటుంది. బిఎ కోర్సులో 40 సీట్లు, బీకాం జనరల్, కంప్యూటర్ అప్లికేషన్స్ కోర్సో 40 సీట్లు, బీఎస్సీలో 120 సీట్లు, బిజెడ్సి లో 80 సీట్లను సబ్జెక్టుల వారీగా కేటాయించారు. రాష్ట్రంలో ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలోని జిల్లాలకు 65 శాతం రిజర్వేషన్, ఎస్వీ యూనివర్సిటీ పరిధిలోని రాయలసీమ జిల్లాలకు 35% రిజర్వేషన్ సీట్లను కేటాయిస్తారు. ఆన్లైన్ ద్వారా అర్హత పరీక్షను నిర్వహిస్తారు.
పూర్తి వివరాలకు **https://cuklap.ac.in, https://www.sjgckurnool.edu.in** లేదా 9059305168 నెంబరు కు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు తో పాటు సిల్వర్ జూబ్లీ కళాశాల ప్రిన్సిపల్ వివిఎస్ కుమార్, సిల్వర్ సెట్ కన్వీనర్ డాక్టర్ మహమ్మద్ వాహిద్ తదితరులు పాల్గొన్నారు.

### ఆపద సమయాలలో మహిళలకు ఉపయోగపడే

## శక్తి యాప్ పట్ల విస్తృతంగా అవగాహన చేయండి

### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్





**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 0 4 (రిపబ్లిక్ న్యూస్)**
మహిళలు/అమ్మాయిల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించి అమల్లోకి తీసుకొచ్చిన శక్తి యాప్ పట్ల జిల్లాలో విస్తృతంగా అవగాహన చేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు జిల్లాలోని పోలీసు అధికారులు, శక్తి టీమ్స్ కు ఆదేశాలు జారీ చేశారు.
ప్రతీ మహిళ తమ ఫోన్లో డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం పొందేలా చైతన్యం చేయాలన్నారు. శక్తి యాప్ ప్రధానంగా మహిళలపై జరిగే వేధింపులు, అత్యాచారాలు, మరియు ఇతర హింసాత్మక సంఘటనలను నివారించటానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈనేపథ్యంలో జిల్లాలో గృహిణిలు, ఉద్యోగినులు, విద్యార్థినిలు, ఇలా వివిధ వర్గాల మహిళలు/అమ్మాయిలు శక్తి యాప్ సేవలు వినియోగించుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ శ్రీనివాసాచారి పర్యవేక్షణలో మహిళ పియస్ సిఐ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో జిల్లాలో 5 శక్తి టీమ్స్ ను ఏర్పాటు చేశారు. కర్నూలు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లలో మహిళలు , చిన్నారుల పై జరుగుతున్న నేరాలను నియంత్రించడం కోసం విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ రోజు ఆయా పాఠశాలలు , కళాశాలలు , షాపింగ్ మాల్స్ , సమావేశాలు, వీడియోలతో విద్యార్దులకు అవగాహన చేశారు. మహిళలకు శక్తి టీమ్ %ూూా% యాప్ ఉపయోగాలు , గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ , బాల్య వివాహాల నిషేధ చట్టం, సైబర్ క్రైమ్, ఫోక్సో ,సామాజిక మాధ్యమాల వినియోగం, అత్యవసర సేవలు - హెల్ప్ లైన్ నెంబర్లు మరియు ఇతర మహిళా సంబంధిత నేరాలపై విద్యార్థినలకు, మహిళలకు స్పష్టమైన అవగాహన కల్పించారు. , డయల్ 112 / 1098/ 181, సైబర్ మోసాల టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి అవగాహన కల్పించారు.

# రైతు విత్తనం విత్తితేనే దేశ భవిష్యత్ కేంద్రప్రభుత్వం నల్ల చట్టాల రద్దు చేయాలి

**- కనీస మద్దతు ధర ప్రకటించాలి. - డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలి. - 60 సం రైతులకు నెలకు 10వేల పింఛన్ ఇవ్వాలి.... వక్తలు పిలుపు**

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 0 4 (రిపబ్లిక్ న్యూస్)**

రైతు పొలంలో విత్తనం విత్తితేనే దేశ భవిష్యత్ ఉంటుందని, కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేఖంగా తీసుకు వచ్చిన నల్లచట్టాలను వెంటనే రద్దువేయాలని, రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర కల్పించాలని కేరళ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పీ ప్రసాద్ అన్నారు. శుక్రవారం శ్రీలక్ష్మి నరసింహకళ్యాణ మండపంలో ఏపీ రైతుసంఘం ఆధ్వర్యంలో జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కేరళా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పీ ప్రసాద్, ఏఐకెఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, మాజీ మంత్రి రఘువీరారెడ్డి , ఏపీ రైతుసంఘం రాష్ట్ర గౌరవాద్యక్షులు పీ రామచంద్రయ్య ఎపి రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వరయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య ఏపీ నేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్రపదాన కార్యదర్శి రామాంజనేయులు,లి మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, మాజీ ఎమ్మెల్సీ సుధాకరబాబు హాజరైనారు. ఈ కార్యమాన్ని ఉద్దేశించి మంత్రి పీ ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో అన్నదాత వ్యవసాయం చేయడం వలననే అందరికి అన్నం లభిస్తుందన్నారు. ఏపీలో సీపీఐకి తెలంగాణ రైతాంగపోరాటం చేసిన చరిత్ర ఉందన్నారు. ఏపీలో రైతుసంఘం అనేక పోరాటాలు వేసి భూమి లేని రైతులకు పంపిణీ చేశారన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగ వ్యతిరేఖ విధానాలు అవలంబిస్తుందన్నారు. రైతులు పండించిన పంటకు కనీస మద్దతు కల్పించాలని డిల్లీ నగర శివార్లలో రైతులు సంవత్సరం పాటు ఆందోళనలు చేసి 760 మంది రైతులు మృతి చెందారన్నారు. 2014 నుండి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు వ్యవసాయంచేయడానికి ఆసక్తిచూపడం లేదన్నారు. అధికారంలోకి రాక ముందు



డాక్టర్ స్వామినాథన్ సిఫారస్లు అమలుచేస్తామని చెప్పిన మోడీ ఎన్నికల అనంతరం దొడ్డిదారిన శార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడుతున్నారని. విమర్శించారు. ఫసల్ భీమా పథకం వలన రైతులకు ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం భూసంస్కరణ చట్టం తీసుకు వచ్చిందని రైతులకు ఉపయోగపడే చట్టాలు తీసుకువచ్చే విషయంలో సీపీఐ ప్రధాన పాత్ర పోషించిందన్నారు. రైతుల రుణ విమోచనచట్టం కూడా కేరళ రాష్ట్రంలో తీసుకు వచ్చామన్నారు. దీని వలన రైతులను న్యాయం జరిగిందని, కేరళ తరహాలో కనీస మద్దతు ధర కోసం "పోరాటం చేయాలన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి జాతీయ మహాసభలో నిర్మాణం చేసి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. రైతాంగం చేయుపోరాటాలకు కేరళ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.కనీస మద్దతు ధర చట్టబద్ధత చేయాలి.... ఏఐకెఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల మెకయ్య ,రైతు పండించిన పంటకు ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించడాన్ని చట్టబద్ధత చేయాలనీ ఏఐకెఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్. చేశారు. మద్దతు ధర లేక రైతులు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. వరి పంటపై



రాష్ట్ర ప్రభుత్వం క్వింటాకు రూ. 2010 బోనస్ ప్రకటించాలన్నారు. మోడీ అది కారంలోకి వచ్చిన తరువాత దేశంలో సుమారు 3,49,000 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. రైతుల ఆదాయం పెంచుతామని చెప్పిన మోడీ కార్పొరేట్ శక్తుల ఆదాయం పెంచే పనిలో ఉన్నారని విమర్శించారు.మోడీ రైతు వ్యతిరేఖంగా పెట్టుబడి దారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాకన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కూడా రైతులకు వ్యతికేకంగా పనిచేస్తుందన్నారు. వెంటనే రైతులకు వ్యతిరేఖంగా చేసిన నల్లచట్టాలను రద్దుచేయాలని కనీసమద్దతు ధర చబ్బబద్దత చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రైతులకోసం కమ్యూనిస్టుల పోరాటం అభినందనీ.. మాజీ మంత్రి రఘువీరారెడ్డిలి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులు, ఏపీ రైతుసంఘం చేస్తున్న పోరాటం అభినందనీయమని సీడబ్ల్యూస్ సభ్యులు, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, అన్నారు. తాను స్వతహాగా రైతునని చెప్పుకోవడానికి గర్వపడుతున్నానన్నారు. తాను మంత్రి గా పనిచేస్తున్న సమయంలో రైతుల కోసం అహర్నిశలు కృషిచేశానని, వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు అనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ మాట్లాడి రైతుల రుణాలు మాఫీ చేయడం జరిగిందన్నారు. ఉపాధి హామీ చట్టం వ్యవసాయంకు అనుసంధానం చేయడాలనే డిమాండ్ మంచిదని దీని వలన రైతులకు, చాలా మంచి జరుగుతుందన్నారు. రైతుసమస్యలు పరిష్కారం కోసం చేసే పోరాటాల్లో తమ మద్దతు ఉంటుందన్నారు. దేశాన్ని కాపాడేది లౌకిక పార్టీలే సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ.దేశాన్ని కాపాడది లౌకిక పార్టీలే అని, బీజేపీ దేశంలో మతతత్వాన్ని రెచ్చకొట్టి మరోమారు అధికారం చేతిక్కించుకోవాలని ప్రయత్నం చేస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ అన్నారు. భారత దేశంలో అత్యధిక శాతం ప్రజలు వ్యవసాయపైనే ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. మోడీ ప్రభుత్వం వ్యవసాయం గురించి ఎప్పుడూ ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. డిల్లీలో రైతుల ఉద్యమం చిరస్మరణ్యం రైతులు సంవత్సరం పాటు అక్కడే ఉండి ఉద్యమం చేయడం జరిగిందన్నారు. ఉద్యమం ను అణచివేయడానికి బీజేపీ అనేక కుయుక్తులు పన్నిందని విమర్శించారు. దేశంలో రైతులు ఎంతో మంది ఆత్యహత్యలకు పాల్పడుతున్నారని, రైతులను ఆదుకోవడంలో బీజేపీ ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. అంబాని, అదాని కి ఊడిగం చేయడం తప్ప రైతులకు చేసింది ఏమి లేదున్నారు. చంద్రబాబు నాయుడు అధికారు ఉంటే కింద ప్రజలను పట్టించుకోడని మోడీ మాయలో ఉన్నారని అక్కడ మోడీ ఇక్కడ చంద్రబాబునాయుడులు కార్పొరేట్లకు అనుకూలంగాపనిచేస్తున్నారన్నారు. ఈవిధానం కు వ్యతిరేఖంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఏపీ రైతుసంఘం గౌరవాధ్యక్షులు రామచంద్రయ్య, రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వరయ్యలు మాటాడుతూ రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలని రైతు -రైతుల ఆత్మహత్యలు ఆపడానికి రైతుల రుణాలు మాఫీ చేయాలని, స్వామినాధన్ సిఫారసును అమలు చేయాలని, జాతీయ ఉపాధి హామీ పథకంను వ్యవసాయంకు అనుసంధానం చేయాలని, 60సం దాటిని రైతుకు రూ. 10 వేల పెంచన్లు



ఇవ్వాలని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వంపై పోరాటానికి రాజకీయాలకు అతీతంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఏపీ రైతుసంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్రయ్య, సంపన్నగౌడ్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ కాంగ్రెసపార్టీ నంద్యాం డీసీసీ అధ్యక్షులు లక్ష్మీనరసింహయాదవ్, కర్నూలు జిల్లా కాంగ్రెస్ నాయకులు నరసింహులు యాదవ్, రైతుసంఘల నాయకులు రామకృష్ణ, ఏఐటీయూసీ జిల్లాకార్యదర్శి ఎస్ మునెప్ప, వివిధ ప్రజాసంఘాలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రాయితీ పై వ్యవసాయ యంత్రాల పంపిణీ





మహానంది, ఏప్రిల్ 4,(రిపబ్లిక్ న్యూస్): మహానంది మండలం బుక్కాపురం, మసీదుపురం, గ్రామంలో రైతు సేవా కేంద్రంలో కేసీ కెనాల్ ఛైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి రైతులకు ప్రభుత్వ రాయితీపై వ్యవసాయ యంత్రాల పనిముట్లు పంపిణీ చేశారు. శుక్రవారం వ్యవసాయ శాఖలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 50 శాతం సబ్సిడీతో రూ.12 లక్షల రూపాయల వ్యవసాయ పనిముట్ల యంత్రాలు పంపిణీ చేశామన్నారు.మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని, టీడీనీ నాయకులుఒంటెద్దు నాగేశ్వర్ రెడ్డి,మధు, శివ , టిడిపి నాయకులు,మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి మరియు మన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలుపడం జరిగింది

## రైల్వే సామాగ్రి చోరి కేసులో 5 మంది అరెస్టు



**మహానంది, ఏప్రిల్ 4,(రిపబ్లిక్ న్యూస్):** మహానంది ఐదు మంది ముద్దాయిలను అరెస్టు చేసి నంద్యాల జె ఎఫ్ సి ఎం కోర్టులో హాజరు పరిచినట్లు మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి శు క్రవారం పేర్కొన్నారు. మార్చి 31 తేదీన గుర్తు తెలియని వ్యక్తులు గాజులపల్లె రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే ట్రాక్ కు సపోర్టుగా ఏర్పాటు చేసిన ఇనుప రాడ్లను దొంగలించారని సైట్ ఇంజనీర్ సుమంత్ కుమార్ ఫిర్యాదు చేశారని దానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టమన్నారు ఇందులో భాగస్వామ్యం అయినా ఐదు మంది ముద్దాయిల ను గుర్తించి గోపవరం గ్రామానికి చెందిన పిన్నాపురం తిరుమలేశు నాగసరపు అశోక్ , మాచర్ల ఆది కేశవ్ షేక్ సద్దాం హుస్సేన్ , ఔకు శివ అనే ముద్దాయిలను సీతారామపురం సమీపంలోని కాశిరెడ్డి నాయన ఆశ్రమం దగ్గర అరెస్టు చేసినట్లు తెలిపారు. ఒక లక్ష 10000 విలువగల ఐరన్ రాడ్లను దాదాపు ఒకటిన్నర టన్ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## పోలీసుల అదుపులో కోడి పందాల రాయుళ్లు

మహానంది, ఏప్రిల్ 4, (రిపబ్లిక్ న్యూస్): మహానంది నంద్యాల రూరల్ పోలీసులు అదుపులో కోడి పందాల రాయుళ్లు ఉన్నట్టు విశ్వాసనీయ సమాచారం. మహానంది, నంద్యాల సరిహద్దు ప్రాంతంలో కోడి పందాలు నిర్వహిస్తుండగా దాడు నిర్వహించినట్లు తెలుస్తుంది. కొంతమంది వ్యక్తులతో పాటు కొన్ని మోటార్ సైకిళ్లు కూడా స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. పోలీసులు దీనిపై విచారణ చేస్తున్నట్టు తెలుస్తుంది.



# ఏపీ అమరావతి పోలవరమే కాదు...

# ఇది అందరిప్రదేశ్..

## పాలకుల నిర్లక్ష్యంతోనే రాయలసీమ వెనుకకు నెట్టివేయబడింది.

**మే 31 న సిద్దేశ్వరంలో భారీ బహిరంగసభ. -బొజ్జా దశరథరామిరెడ్డి.**

నంద్యాల ఏప్రిల్ 4( రిపబ్లిక్ న్యూస్) :
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం వెనుకబడిన జిల్లాల అభివృద్ధిపై కార్యాచరణ చేపట్టకుండా కేవలం అమరావతి, పోలవరం పై కేంద్రీకృతం చేయడం భావ్యం కాదనీ.. ఏపీ అమరావతి - పోలవరమే కాదు...ఇది అందరిప్రదేశ్ గా గుర్తెరిగి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం నంద్యాల పట్టణంలో స్థానిక ఐఎంఏ హాల్ నందు ప్రజాసంఘాల సమావేశం జరిగింది. మే 31 న నిర్వహించే సిద్దేశ్వరం అలుగు ప్రజా శంఖుస్థాపన 9 వ వార్షికోత్సవం సందర్భంగా "ప్రభుత్వ విధానాలు - వెనుకబడిన ప్రాంతాల భవిత" అంశాలపై సమితి ఉపాధ్యక్షుడు వై.యన్.రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నెల్లూరు, ప్రకాశం, రాయలసీమ ఉమ్మడి జిల్లాలలోని ప్రజాసంఘాల నాయకులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ.. పాలకుల లోపభూయిష్ట విధానాలు, నిర్లక్ష్య ధోరణి వల్ల రాయలసీమ సామాజికంగా, ఆర్థికంగా మరింతగా వెనక్కి నెట్టివేయబడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

రాయలసీమ పట్ల పాలకుల వివక్ష 1956 వ సంవత్సరంలో మొదలై నేడు పరాకాష్టకు చేరిందని బొజ్జా ధ్వజం ఎత్తారు. నాడు కృష్ణా పెన్నార్ ప్రాజెక్టు నిర్మాణం జరిగి ఉంటే సుమారు 150 టి ఎం సీ ల నికర జలాలతో 15 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందేదనీ.. కానీ దీన్ని కాదని నాగార్జునసాగర్ నిర్మాణం చేపట్టి రాయలసీమకు తీవ్ర ద్రోహం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ద్రోహ పరంపర శ్రీశైలం ప్రాజెక్టు, పులిచింతల రిజర్వాయర్, పోలవరం ప్రాజెక్టు, పట్టిసీమ నిర్మాణం అంటూ రాయలసీమ అవసరాలకు ప్రాజెక్టుల నిర్మాణం పట్ల వివక్ష చూపారని విమర్శించారు. నేడు గోదావరి బనకచర్ల ఒక గేమ్ చేంజర్ అంటూ రాయలసీమకు తీవ్ర ద్రోహం ప్రభుత్వం తలపెట్టిందని బొజ్జా ఘాటుగా విమర్శించారు. విభజన చట్టం వెనుకబడిన జిల్లాలకు ఇచ్చిన ప్రత్యేక ప్యాకేజీ నిధులను 10 సంవత్సరాల నుండి సాధించకుండా, నేడు ఆ నిధులను గోదావరి బనకచర్ల ప్రాజెక్టుకు ఖర్చు పెట్టడానికి సిద్దమై, రాయలసీమ అభివృద్ధికి మోకాలు అడ్డుతున్నారని విమర్శించారు.రాయలసీమలో నిర్మించిన ప్రాజెక్టులకు పంట కాలువలు డిస్ట్రిబ్యూటిరీస్ తయారు చేయకపోవడంతో సుమారు 10 లక్షల ఎకరాలకు నీరు సక్రమంగా అందే పరిస్థితి లేకుండా చేశారని తీవ్రంగా స్పందించారు. రైతులు ఈ ఆయకట్టుకు నీరు పొందడానికి ఎకరాకు 20,000 నుండి 30000 ఖర్చు పెడుతూ మోటార్లతో నీరు ఎత్తిపోసుకోవడంతో రాయలసీమ రైతాంగం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా గోదావరి బనకచర్ల ప్రాజెక్టు బదులుగా రాష్ట్ర విభజన చట్టం పేర్కొన్నట్టుగా గోదావరి జలాలను నాగార్జునసాగర్




కుడికాలువకు తరలించి, శ్రీశైలంలో ప్రాజెక్టు పూర్తిగా రాయలసీమ అవసరాలకే వినియోగించాలని డిమాండ్ చేశారు. రాయలసీమ సాగునీటి అభివృద్ధికి కమాండ్ ఏరియా డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1500 కోట్ల రూపాయలు నిధులతో డిస్ట్రిబ్యూటరీస్ పంట కాలువలు ఏర్పాటు చేసి వచ్చే ఖరీఫ్ సీజన్ కు పది లక్షల ఎకరాలకు కచ్చితంగా నీరు లభించేలాగా కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న ప్రత్యేక ప్యాకేజీ నిధులను సాధించి రాయలసీమలో చెరువులను వాగులు, వంకలు, నదులతో అనుసంధానం చేసి పర్యావరణ పరిరక్షణ గావించి 20 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే కార్యక్రమం చేపట్టి రాయలసీమ అభివృద్ధికి తోడ్పడాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న కడప ఉక్కు, కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం కర్నూల్ లో ఏర్పాటు, జాతీయ స్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయం, హైకోర్టు, రాష్ట్రస్థాయి కార్యాలయాలు, కార్పొరేషన్లలో సగభాగం రాయలసీమలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాయలసీమలో ఏర్పాటైన ఎలక్ట్రిసిటీ రెగ్యులేటర్ కమిషన్ కార్యాలయము, హ్యూమన్ రైట్స్ కార్యాలయము, లోకాయుక్త కార్యాలయము, కొప్పర్తి శిక్షణ కేంద్రము, లా యూనివర్సిటీ తదితరులు అన్నిటిని కూడా అమరావతికి తరలించే కార్యక్రమాన్ని ఆపాలని డిమాండ్ చేశారు.

నీటి హక్కులు వుండి, నిర్వహణ, నిధులు లేక శిథిల విగ్రహాలుగా ఉన్న పందికోన, వేదవతి, గోరుకల్లు, అలగనూరు ప్రాజెక్టుల కొరకు నిధులు కేటాయించకుండా, గత ప్రభుత్వంలో కుందూనది వెడల్పుతో మట్టిని అమ్ముకున్నారని విమర్శించిన తెలుగుదేశం పార్టీ నేడు అధికారంలోకి రాగానే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడానికి 300 కోట్ల రూపాయల బడ్జెట్లో నిధుల కేటాయింపు చేయడం రాయలసీమ పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలియజేస్తుందని విమర్శించారు. రాయలసీమలో చట్టబద్ధమైన హక్కులను ప్రాజెక్టులకు నీటి నిలువ చేసుకోవడానికి అవసరమైన గుండ్రేవుల రిజర్వాయర్, వేదవతి ఎత్తిపోతల పథకము, తుంగభద్ర ఎగువ సమాంతర కాలువ, సిద్దేశ్వరం అలుగు నిర్మాణాలను తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈ నేపథ్యంలో మే 31 న జరిగే సిద్దేశ్వరం అలుగు ప్రజా శంఖుస్థాపన సందర్భంగా సిద్దేశ్వరం దగ్గర 9 వ వార్షికోత్సవాన్ని భారీగా నిర్వహిస్తున్నామని ఈ సభలో రాయలసీమ పట్ల పాలకుల నిరంకుశ వైఖరిని ప్రపంచానికి చాటుదామని తెలిపారు. నేటి నుంచి ప్రతి పల్లె, ప్రతి ఇంటి గడపకు వెళ్ళి రాయలసీమ పట్ల పాలకుల వైఖరిని ఎండగడుతూ ప్రజలను చైతన్య పరుస్తామని ప్రకటించారు. ఏపీ అంటే అమరావతి - పోలవరం కాదని ఇది అందరి ప్రదేశ్ అని రాయలసీమ సమగ్రాభివృద్ధి కొరకు పౌరులు ముందుకు రావాలని కోరుతామన్నారు.

ఈ సమావేశంలో సమితి మహిళా నాయకురాలు, న్యాయవాది శ్రీదేవి, వెలుగొండ సాధన సమితి నాయకులు మాలకొండారెడ్డి, అనంతపురం న్యూడెమక్రసీ పార్టీ నాయకులు ప్రభాకరరెడ్డి, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు ఆకుమల్ల రహీం, అలగనూరు రిజర్వాయర్ పరిరక్షణ సమితి నాయకులు రామ్మోహన్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, యువజన సంఘం నాయకులు సాదతుల్ల, పందికోన రిజర్వాయర్ ఆయకట్టు సాధన సమితి నాయకులు శేషాద్రి రెడ్డి, వాల్మీకి సంఘ నాయకులు పులికొండన్న, ఆళ్లగడ్డ రైతు సంఘం నాయకులు జాఫర్ రెడ్డి, ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక నాయకులు రామకృష్ణారెడ్డి, యాగంటి బసవేశ్వర రైతు సంఘం నాయకులు .కొండారెడ్డి, రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న, బాలీశ్వరరెడ్డి, పారిశ్రామిక వేత్త అయ్యపుశెట్టి సుబ్రహ్మణ్యం, విద్యావేత్త బాలచంద్రుడు, డేవిడ్ మరియు వివిధ గ్రామాల రైతు నాయకులు పాల్గొన్నారు.

# మాడిఫైడ్ సైలెన్సర్లను అమర్చిన వాహనాలు సీజ్

**- ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జివన్ రెడ్డి.**

**ప్రజలకు ఇబ్బంది కలిగించే, సౌండ్ పొల్యూషన్ చేసే సైలెన్సర్ల తొలగింపు, వాహనాలు సీజ్.**

**అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ను వాహనాలకు బిగించరాదు**

**ఇప్పటివరకు 50 అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు స్వాధీనం.**

**ఎక్కువ శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటుచేసిన వారిపై ఎం వి యాక్ట్ ప్రకారం మరియు పబ్లిక్ న్యూసెన్స్ కేసులు నమోదు చేస్తాం.**






**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 04 (రిపబ్లిక్ న్యూస్):-** ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ఎక్కువ శబ్దం వచ్చే సైలెన్సర్లను బిగించిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. వాహనాలకు కంపెనీ నుండి వచ్చిన సైలెన్సర్లు కాకుండా వాటిని తొలగించి అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను అమర్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా యువత కొందరు ప్రజలు శబ్దం వచ్చేలా సైలెన్సర్లను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించడం జరుగుతుంది, ఇకనుండి వాటిపై పూర్తి కట్టడి చేయనున్నట్లు తెలిపారు. అలాంటి వాహనాలను సీజ్ చేయడంతో పాటు పబ్లిక్ న్యూసెన్స్ కేసు మరియు ఎంవియాక్ట్ కేసు, పట్టణ మిషన్స్ కేసులు నమోదు చేయబడతాయని వాహనాన్ని సీస్ చేసి కంపెనీ నుండి ఉన్నటువంటి సైలెన్సర్ ని అమర్చిన తర్వాతనే వాహనాన్ని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు, వాహనదారులు, తల్లిదండ్రులు, యువత వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి సౌండ్ పొల్యూషన్ అరికట్టాలని తెలిపారు. ఇతర సైలెన్సర్లను ఏర్పాటు చేసి రోడ్లపై తిరగడానికి అనుమతి లేదు అని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో మోడీఫైడ్ సైలెన్సర్లను అమర్చిన 50 వాహనాలను సీజ్ చేసి వాటి సైలెన్సర్లను స్వాధీనపరచుకోవడం జరిగింది అని తెలిపారు. కంపెనీ నుండి వచ్చే సైలెన్సర్లను ఏర్పాటు చేసుకున్న తర్వాత వారిపై కేసు నమోదు చేసి, జరిమానాలు విధించి విడిచిపెట్టడం జరుగుతుందని తెలిపారు.

# ఢిల్లీకి బయలుదేరిన డైరెక్టర్ కాత్లే శ్రీధర్ బృందం




**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 04 (రిపబ్లిక్ న్యూస్):-** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం దుబర్ పేట్ గ్రామానికి చెందిన ప్రముఖ ఆదివాసి కళాకారుడు ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ కాత్లే శ్రీధర్ బృందం దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించబోయే జయతి జయ మామ భారతం అనే కార్యక్రమనికి ఈరోజు బయలుదేరడం జరిగింది...ఈ సందర్భంగా ప్రముఖ ఆదివాసి కళాకారుడు ఆదివాస సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ కాత్లే మాట్లాడుతూ.... గణతంత్ర వేడుకలలో భాగంగా నెల రోజులు పాటు ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా నృత్యం చేసిన కళాకారులను ఎంపిక చేసి మరోసారి వీడియో రికార్డింగ్ డాక్యుమెంటేషన్ కోసం ఈరోజు ఢిల్లీకి ప్రత్యేక విమానంలో బయలుదేరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం కార్యదర్శి కాత్లే ఆనంద్ కళాకారులు గంగోత్రి రీతు తదితరులు పాల్గొన్నారు

# 9 మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

**- సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖర్.**

**రూ 39,600/- నగదు,9 మొబైల్ ఫోన్లు,7 బైక్స్, పేకాట ముక్కలు స్వాధీనం.**

**అదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.**



**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 04 (రిపబ్లిక్ న్యూస్):-** జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారికి వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు ఈరోజు స్థానిక జెడ్పి క్వార్టర్స్ ఏరియా వద్ద పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖర్ ఆధ్వర్యంలోని బృందం దడిచేయగా 9 మంది పేకాట ఆడుతూ పట్టుపడ్డారని తెలియజేశారు. వీరి వద్ద నుండి రూ 39,600/- నగదు, పేకాట ముక్కలు,7 బైకులు, 9 మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకోని ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ కి కేసు నిమిత్తం అందజేయడం జరిగిందని తెలిపారు. పట్టుబడ్డ వారి వివరాలు

1) కుందావార్ రాజేష్, టీచర్స్ కాలనీ.
2) దేగావత్ అశోక్, టీచర్,
3) నల్లూరి దామోదర్ భుక్తాపూర్.
4) టి సునీల్ గౌడ్ భుక్తాపూర్,
5) బెజ్జంకి అనిల్, విద్యానగర్.
6) కే గజానన్, వని .
7) తోట శ్రీనివాస్ రవీంద్ర నగర్.
8) సిగ్గం రాజేష్,జీ ఎస్ ఎస్టేట్.
9) ఆకుల భూమయ్య.

లపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ ఇన్స్పెక్టర్ తో పాటు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధుల కోసం ఎదురుచూస్తున్నా రైతాంగం.

**సంగెపు బొర్రన్న**

**రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు ఆదిలాబాద్.**

**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 04 (రిపబ్లిక్ న్యూస్):-** సంక్షోభంతో కూడుకున్న వ్యవసాయ రంగాన్ని రైతులు సాగుచేస్తున్న పంట భూములకి పంట పెట్టుబడి ఆర్థిక సహాయం కింద ఒక ఎకరాకి 12000 రూపాయలు ఇస్తానని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత ఖరీఫ్ సీజన్ లో వేయవలసిన పంట పెట్టుబడి ఆర్థిక సహాయం అందక, ఈ యాసంగి పంటలో కూడా రైతు భరోసా నిధుల పూర్తి స్థాయిలో జమ కాకపోవడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురైనా సందర్భాలు కోకొల్లలు,మన ఆదిలాబాద్ జిల్లాలోని మొత్తం రైతుల సంఖ్య 1,63,359 మందిలో, ప్రస్తుతం రైతు భరోసా



కేవలం ఒక ఎకరం ఉన్న రైతులు 11,397
రెండు ఎకరాలున్న రైతులు -30,199
మూడు ఎకరాలున్న రైతులు ›36,514
నాలుగు ఎకరాలున్న -22,261 నాల్గు ఎకరాల వరకు ఉన్న మొత్తం రైతుల సంఖ్య -1,00,371 మందికి మాత్రమే రైతు భరోసా నిదులు తమ తమ బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరిగిందని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. జిల్లాలో రైతు భరోసా నిధులు జమ కానటువంటి రైతుల సంఖ్య 62 వేల 978 మందికి జమ కానటువంటి పరిస్థితి దాపూరించింది.ఒక పక్కరాష్ట్ర ప్రభుత్వం పంట రుణమాఫీలో స్పష్టత లేకపోవడంతో జిల్లాలో పంట రుణమాఫీ కానీ రైతుల సంఖ్య 27,432 మందికి రుణమాఫీ కానటు వంటి పరిస్థితి ఉందని అయన అన్నారు.రైతు భరోసా ఇచ్చేదానిలో స్పష్టత లేదు,,, పంట రుణమాఫీలో స్పష్టత లేని కారణంగా రైతులు ఆర్థికంగా ఎదగలేని పరిస్థితి ఉంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పున:పరిశీలన చేసి రైతులందరికి రైతు భరోసా నిధులతో పాటు పంట రుణమాఫీ పూర్తి స్థాయిలో మాఫీచేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగింది.ఇందులో పాల్గొన్న రైతులు ఊశన్న, బిక్కులాల్, భాస్కర్, ఎర్రన్న, మల్లేష్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**జిల్లా వ్యాప్తంగా గంజాయిని మరియు మాదకద్రవ్యాలను రూపమాపలి.**

**దాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించరాదు.**

**ఉట్నూర్ సబ్ డివిజనల్ పోలీసు సిబ్బందితో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ.**

**దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసుల దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీటు దాఖలు చేయాలి.**



**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 04 (రిపబ్లిక్ న్యూస్):-** ఉట్నూర్ సబ్ డివిజనల్ పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నమోదైన కేసుల ప్రస్తుత స్థితిగతులపై జిల్లా ఎస్పీ ఆరా తీశారు. సిబ్బంది దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులలో నిజాయితీగా బాధితులకు న్యాయం చేకూరే విధంగా దర్యాప్తు పూర్తి చేసి కోర్టుల నందు చార్జి షీటు దాఖలు చేయాలని తెలిపారు. ముఖ్యంగా పోక్సో కేసులలో నిర్ణీత సమయాలలో దర్యాప్తు పూర్తి చేసి నివేదిక సమర్పించాలని తెలిపారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపే దిశగా ప్రతి ఒక్కరు నిరంతరం కృషి చేయాలని తెలిపారు.హైవే దాబాలలో అసాంఘిక కార్యకలాపాల నిర్వహించకుండా పర్యవేక్షించాలన్నారు. హైవేలలో ప్రమాదాలను నివారించడానికి హోల్డప్ ఏరియాలను గుర్తించి అందులోనే లారీలు వేచి ఉండేలా, రోడ్లపై పార్కింగ్లు చేయకుండా చూడాలన్నారు. ముఖ్యంగా గంజాయి మాదకద్రవ్యాలను జిల్లాలో పూర్తిగా అణిచివేయాలని తెలిపారు. గంజాయి స్మగ్లర్లు పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలన్నారు. గంజాయి పండించే వారిపై ప్రభుత్వం పథకాలు రాకుండా నివేదికలు అందించాలని తెలిపారు. గ్రామాలలో సందర్శిస్తూ ప్రజలకు మాదకద్రవ్యాల యొక్క అనర్థాలపై వివరించాలని తెలిపారు. త్వరలో ప్రారంభం కానున్న పోలీసు మీకోసం అనే కార్యక్రమాన్ని ప్రతివారం ఒక్కో గ్రామంలో ఏర్పాటు చేస్తూ ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ, ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నూతన సైబర్ క్రైమ్ ల పై, నూతన చట్టాల పై, అసాంఘిక కార్యకలాపాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చైతన్యపరచాలని సూచించారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న గ్రేవ్ కేసులు, నాన్ గ్రేవ్ కేసులు, పోక్సో కేసులు, అండ్ ఇన్వెస్టిగేషన్ కేసులపై విచారణ జరిపి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ నందు రిసిప్షన్ లిస్టులో పాత్ర కీలకంగా వ్యవహరిస్తుందని బాధితులకు సరైన న్యాయం, సరైన సమయంలో అందించే విధంగా సిబ్బంది పనితీరు మెరుగుపరచాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారి విధులను పర్యవేక్షిస్తూ కోర్టులలో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ సాక్షులను హాజరు పరచడంలో కోర్టులలో నిందితులకు సరైన శిక్షలు పడే విధంగా తన వంతు పాత్రను నిజాయితీగా నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా విడిసిలు ఎలాంటి ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు(బెల్ట్ షాపులు, కళ్ళు దుకాణాలు) అనుమతులు ఇవ్వకుండా, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా, అక్రమ వసూళ్లకు పాల్పడకుండా చూడాలన్నారు. పట్టణంలో ప్రత్యేకంగా నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటుచేసి నెంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. రాత్రి సమయాలలో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తుల వేలిముద్రలను సేకరించి ఆన్లైన్లో పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్,డీఎస్పీ సిహెచ్ నాగేందర్,పోతారం శ్రీనివాస్, సిఐ లు భీమేష్,మొగిలి,రహీం పాషా,పాండే రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరాదరణకు గురైన వృద్ధుల ఫిర్యాదులపై విచారణ



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04( రిపబ్లిక్ న్యూస్)** కుటుంబ సభ్యుల ద్వారా నిరాదరణకు గురవుతున్న వయోవృద్ధుల కుమారులపై వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కు వివిధ గ్రామాల వృద్ధులు ఇటీవల ఫిర్యాదులు చేశారు. ఆర్డీవో అదేశాల మేరకు శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్ విచారణలు నిర్వహించారు.మల్యాల మండలం పోతారం గ్రామానికి చెందిన నిమ్మ నర్సయ్య, ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామానికి చెందిన జల్లెల మల్లమ్మ ,గొల్లపల్లి మండల కేంద్రానికి ఈడగోటి రాజయ్య , సారంగాపూర్ మండల కేంద్రానికి ఏలూరి మల్లవ్వల ఫిర్యాదు ల మేరకు కుమారులను, కూతుర్లను, కోడళ్లను, అల్లుళ్ళను , మనుమలను, మనుమ రాళ్లను విచారించారు. విచారణలకు ముందుగా వృద్ధులైన తల్లిదండ్రులను పోషించకుండా నిర్లక్ష్యం చేస్తున్న వారి కుటుంబ సభ్యులకు, వారసులకు 2007 సంరక్షణ చట్టం, నియమావళి 2011 , సెక్షన్ 24 పై సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కౌన్సిలింగ్ చేశారు.ఆ తల్లిదండ్రుల పక్షాన సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ వాదనలు వినిపిస్తూ వారికి వృద్ధుల సంరక్షణ చట్టం కింద న్యాయం చేయాలని కోరారు. విచారణకు హాజరు కాని వారిపై చట్టపర చర్యలు ఉంటాయని ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్ హెచ్చరించారు. .ఈ విచారణలో తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, కౌన్సెలింగ్ అసిస్టెంట్స్ వెల్మల ప్రకాష్ రావు, గౌరిశెట్టి విశ్వనాథం,ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య ,వృద్ధుల సంరక్షణ విభాగం సహాయకురాలు పద్మజ ,తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు- జై భీమ్ -జై సంవిధాన్ పాదయాత్ర





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04 ( రిపబ్లిక్ న్యూస్):** జగిత్యాల జిల్లా ఎండపెల్లి మండల కేంద్రంలో జై బాపు – జై భీమ్– జై సంవిధాన్ నినాదంతో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండల తహసిల్దార్ కార్యాలయం నుండి రాజారాంపల్లి వివేకానంద చౌరస్తా వరకు శుక్రవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ తో కలిసి పాల్గొన్నారు.అనంతరం ఎండపెల్లి మండల కేంద్రానికి చెందిన బైకని శరణ్య జాతీయ స్థాయి ఫుట్ బాల్ పోటీలకు రాష్ట్ర టీం నుండి ఎంపికైన సందర్భంగా మండల పార్టీ ఆధ్వర్యంలో శరణ్యను సన్మానించి, అభినందించారు. శరణ్య కు ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక – జితేందర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పోలోజు శ్రీనివాస్, నాయకులు ఎండి. అభి, గెల్లు శ్రీనివాస్ యాదవ్, వడ్కాపురం రవి, సంగ రమేష్ యాదవ్, మన్నె జితేందర్, దేవి రవీందర్, దేవి అనిల్ కుమార్, భూసారపు అశోక్, గాజుల లక్ష్మణ్, గాజుల విజయ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెన్న కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు తీరని నష్టాలు... కష్టాలు



**మహానంది, ఏప్రిల్ 4,(రిపబ్లిక్ న్యూస్):** మహానంది. అన్నదాతకు తీరని నష్ట లు.. కష్టాలు వెన్నంటుతూనే ఉన్నాయి. ఆరుగాలం శ్రమించి కష్టానికి నష్టానికి చెమటోడ్చి , అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి పండిన పంట చేతికి వచ్చే సమయానికి ప్రకృతి వైపరీత్యాల వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. కానీ పాలకులకు మాత్రం రైతుల కష్టనష్టాలు కనపడవా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రజాప్రతినిధులు వేదికలపై మాత్రమే రైతులకు అండగా ఉంటామని, ప్రభుత్వపరంగా నష్టపోయిన రైతులను ఆదుకుంటామని హామీలు గుప్పిస్తూనే ఉంటారు. మహానంది, బండి ఆత్మకూరు మండలాల్లో ఖరీఫ్ సీజన్లో వరి మరియు మొక్కజొన్న రైతులకు తుఫాను మరియు పెనుగాలుల వల్ల తీవ్రంగా నష్టపోయారు. కానీ నేటికీ కూడా రైతులకు ఆర్థిక సహాయం సహాయం అందలేదు. కారణం పెనుగాలులు వీచాయి గాని అత్యధిక వర్షపాతం నమోదు కాలేదని ఈ కారణం చేతనే రైతులకు అందాల్సిన సహాయం అందలేదని తెలుస్తుంది. ప్రస్తుతం రబీ సీజన్లో కూడా వరి ,అరటి, ఆరబోసిన పసుపు ఇతర పంటలు అకాల వర్షాలు, పెనుగాలుల వల్ల దెబ్బతిన్నాయి. ఒక ఏడాదిలో రెండుసార్లు రైతులు తీవ్రంగా ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన ప్రజాప్రతినిధుల్లో కానీ, ఉన్నత స్థాయి అధికారుల్లో కానీ చలనం లేదనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇంకా ఎంత నష్టం జరిగితే రైతుల వైపు కన్నెత్తి చూస్తారు అనేది ప్రశ్నార్థకంగా మారినట్లు తెలుస్తుంది. ఇంతకు అధికారిక లెక్క ప్రకారం ఎన్ని కిలోమీటర్ల వేగంతో గాలులు వియ్యాలి, ఎంత వర్షపాతం నమోదు అయితే రైతుల కష్టాలు, నష్టాలు గట్టెక్కుతాయి అనేది చర్చనీయాంశంగా మారింది. కళ్ళేదుట పంటలు దెబ్బతిని రైతులు లబోదిబోమని మొత్తుకుంటుంటే, సరైన వర్షపాతం నమోదు కాలేదు అందుకే ఖరీఫ్ సీజన్లో నష్టపోయిన రైతులకు సంబంధించి సమాచారం క్రింది స్థాయి అధికారులు సేకరించి నివేదికలు పంపిన పక్కన పడేసినట్లు సమాచారం. ప్రస్తుతం రబీ సీజన్లో కూడా నష్టపోయిన రైతులకు సంబంధించి క్రింది స్థాయి సిబ్బంది అధికారులు వివరాలు సేకరించి పంపిన కూడా పాత పద్ధతిలోనే అవలంబిస్తారా లేక వాస్తవ పరిస్థితులు గమనించి రైతులకు న్యాయం చేస్తారా అనేది పాలకులు , ఉన్నత స్థాయి అధికారులు చిత్తశుద్ధి, వారి నిర్ణయ ల పై రైతుల గుండె చప్పుళ్ళు ఆధారపడి ఉంటాయి అనేది ఆధారపడి ఉంటుంది.



# విజయాన్ని లాగేశారు





2025 ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్- లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్లు శుక్రవారం తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు లఖ్‌నవూ ఎకాన స్టేడియం వేదిక కానుంది. మ్యాచ్ కోసం ఇరు జట్ల ప్లేయర్లు ప్రాక్టీస్ చేస్తున్నారు. ఈ క్రమంలో లఖ్‌నవూ జట్టు బౌలింగ్ కోచ్ జహీర్ ఖాన్‌తో ముంబయి స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ మాట్లాడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో రోహిత్ సీరియస్‌గానే మాట్లాడుతున్నట్లు కనిపిస్తోంది.

## చేయాల్సిన టైమ్‌లో నేను అన్నీ చేశాను

### ముంబయి స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ

'చేయాల్సిన టైమ్‌లో నేను అన్నీ చేశాను. ఇప్పుడు నేను ఏమీ చేయాల్సిన అవసరం లేదు' అని రోహిత్ జహీర్‌తో అన్నాడు. అయితే ఈ మాటలు ముంబయి మేనేజ్‌మెంట్‌ను ఉద్దేశించే అన్నాడని నెటిజన్లు భావిస్తున్నారు. కెప్టెన్‌గా ఉన్నప్పుడు జట్టుకు చేయాల్సిందంతా చేసేశాడు. ఇప్పుడు తాను ఏం చేయాల్సిన అవసరం లేదని జహీర్‌తో చెప్పాడని అభిప్రాయపడుతున్నారు. కెప్టెన్సీ బాధ్యతలు లేవు కాబట్టి బ్యాటింగ్ మాత్రమే తన పని అంటున్నాడని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. అయితే 2024 సీజన్‌కుగానూ రోహిత్ శర్మ స్థానంలో హార్దిక్ పాండ్యను ముంబయి మేనేజ్‌మెంట్ కెప్టెన్‌గా నియమించింది. అప్పట్లో దీనిపై రోహిత్ అభిమానుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. దీంతో రోహిత్ ముంబయి జట్టును వీడతాడని ప్రచారం జరిగింది. కానీ, 2025 ఐపీఎల్‌కు రోహిత్‌ను ముంబయి 16.30 కోట్లకు రిటైన్ చేసుకుంది.

**సత్తా చాటిన లఖ్‌నవూ బౌలర్లు**
**ముంబై పరాజయం**
**మార్ష్ మెరుపు ఇన్నింగ్స్**
**సూర్య పోరాటం వృథా**

లఖ్‌నవూ: సొంత గడ్డపై లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ సత్తా చాటుకుంది. బ్యాటింగ్‌లో ఓపెనర్ మిచెల్ మార్ష్ (31 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో 60) మెరుపు ఆటతీరు కనబర్చగా.. అటు గెలుపు ఖాయమే అనుకున్న వేళ ముంబై ఇండియన్స్‌ను ఆఖర్లో లఖ్‌నవూ బౌలర్లు దెబ్బతీశారు. దీంతో శుక్రవారం ఉత్కంఠ సాగిన ఈ మ్యాచ్‌లో పంత్ సేన 12 పరుగుల తేడాతో నెగ్గింది. అలాగే ఐపీఎల్‌లో ముంబైతో ఆడిన ఏడు మ్యాచ్‌ల్లో లఖ్‌నవూకిది ఆరో విజయం కావడం విశేషం. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ 20 ఓవర్లలో 8 వికెట్లకు 203 పరుగులు చేసింది. మార్‌క్రమ్ (38 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 53) అర్ధసెంచరీ సాధించగా, ఆయుష్ బదోని (19 బంతుల్లో 4 ఫోర్లతో 30), మిల్లర్ (14 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్‌తో 27) సహకరించారు. హార్దిక్‌కు ఐదు వికెట్లు లభించాయి. ఛేదనలో ముంబై 20 ఓవర్లలో 5 వికెట్లకు 191 పరుగులు చేసి ఓడింది. సూర్యకుమార్ (43 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్‌తో 67), నమన్ ధిర్ (24 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 46) పోరాడారు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా దిగ్వేష్ రాఠి నిలిచాడు.

### నమన్-సూర్య పోరాడినా..

భారీ ఛేదనలో ముంబై తొలి మూడు ఓవర్లలోనే ఓపెనర్లు జాక్స్ (5), రికెల్టన్ (10) వికెట్లను కోల్పోయింది. అప్పటికి స్కోరు 17 పరుగులే. ఈ దశలో వన్‌డౌన్ బ్యాటర్ నమన్ ధిర్- సూర్యకుమార్ జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా నమన్ తుఫాన్ ఇన్నింగ్స్‌తో ఎల్ఎస్‌జీ బౌలర్లపై ఎదురుదాడి ఆరంభించాడు. ఎలాంటి ఒత్తిడి లేకుండా బౌండరీలు బాదేస్తూ స్కోరును చకచకా పెంచాడు. నాలుగో ఓవర్‌లో 6,6,4,4తో 21 రన్స్ రాబట్టాడు. అతడి ధాటికి పవర్‌ప్లేలో స్కోరు 64/2తో ఛేదన దిశగా సాగింది. అటు సూర్య సహకారం అందించడంతో దాదాపు 11 రన్‌రేట్‌తో ఇన్నింగ్స్ సాగింది. అయితే స్పిన్నర్ దిగ్వేష్ తొమ్మిదో ఓవర్‌లో మూడు పరుగులే ఇచ్చి నమన్‌ను బౌల్డ్ చేయగా మూడో వికెట్‌కు 69 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అనంతరం సూర్య బాధ్యతను తీసుకుని అడపాదడపా బౌండరీలు సాధించాడు. మరో ఎండ్‌లో లఖ్‌నవూ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు వేయడంతో తిలక్ వర్మ (25) భారీ షాట్లు ఆడలేకపోయాడు. అటు రన్‌రేట్ కూడా పెరగసాగింది. ఈ స్థితిలో 31 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసిన సూర్యను పేసర్ అవేశ్ అవుట్ చేయడంతో నాలుగో వికెట్‌కు 66 పరుగుల కీలక భాగస్వామ్యం ముగిసింది. అటు ముంబై అవకాశాలు కూడా సన్నగిల్లాయి. 12 బంతుల్లో 29 రన్స్ కావాల్సిన స్థితిలో 19వ ఓవర్‌లో శార్దూల్ ఏడు పరుగులే ఇచ్చి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. అలాగే ఐదో బంతికి తిలక్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగడంతో శాంట్నర్ (2 నాటౌట్) క్రీజులోకి వచ్చాడు. ఇక సమీకరణం చివరి ఆరు బంతుల్లో 22 పరుగులకు మారింది. అవేశ్ తొలి బంతిని హార్దిక్ (28 నాటౌట్) సిక్సర్‌గా మలిచినా 9 పరుగులే రావడంతో ముంబై చేసేదేమీ లేకపోయింది.





### మార్ష్ తుఫాన్ ఇన్నింగ్స్:

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూకు ఓపెనర్ మార్ష్ రూపంలో మెరుపు ఆరంభం లభించింది. బాదడమే లక్ష్యంగా సాగిన అతడి ఎదురుదాడికి పవర్‌ప్లేలోనే 69 పరుగులు సమకూరాయి. ఇందులో మార్ష్ ఒక్కడివే 60 పరుగులు కావడం విశేషం. మరో ఓపెనర్ మార్‌క్రమ్ ఈ దశలో ఆరు బంతులే ఆడాడు. వాస్తవానికి మార్ష్ తొలి ఓవర్‌లోనే అవుట్ కావాలి. అతడి బ్యాట్ ఎడ్జ్ తీసుకున్న బంతిని కీపర్ రికెల్టన్ అందుకున్నా ఎవరూ అప్పీల్ చేయలేదు. అశ్వని కుమార్ వేసిన ఆరో ఓవర్‌లో మార్ష్ 6,4,4,4తో 23 పరుగులు రాబట్టాడు. 27 బంతుల్లోనే ఈ సీజన్‌లో మూడో హాఫ్ సెంచరీని కూడా పూర్తి చేశాడు. అయితే తర్వాతి ఓవర్‌లోనే స్పిన్నర్ విఘ్నేష్ అతడిని పెవిలియన్‌కు చేర్చడంతో తొలి వికెట్‌కు 76 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అలాగే హార్దిక్ వరుస ఓవర్లలో ప్రమాదకర పూరన్ (12), కెప్టెన్ పంత్ (2)ను అవుట్ చేయడంతో ముంబైలో జోష్ కనిపించింది. కానీ ఈ దశలో మార్‌క్రమ్ బ్యాట్ ఝుళిపించగా, అతడికి బదోని సహకారం అందించాడు. హార్దిక్, విఘ్నేష్ ఓవర్లలో మార్‌క్రమ్ భారీ సిక్సర్లతో అలరించాడు. అటు బదోని 14వ ఓవర్‌లో హ్యాట్రిక్ ఫోర్లతో 15 రన్స్ సమకూర్చాడు. నాలుగో వికెట్‌కు 51 పరుగులు జత చేరాక బదోనిని అశ్వని అవుట్ చేశాడు. ఇక 34 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసిన మార్‌క్రమ్‌ను హార్దిక్ దెబ్బతీశాడు. అబ్దుల్ సమద్ (4) విఫలం కాగా..చివరి ఓవర్‌లో మిల్లర్ (14 బంతుల్లో 3 ఫోర్లు, సిక్సర్‌తో 27) 6,4 బాది స్కోరును 200 దాటించాడు. అయితే మిల్లర్‌తో పాటు ఆకాశ్‌దీప్(0)ను అవుట్ చేసి హార్దిక్ 5 వికెట్లను పూర్తి చేశాడు.

## ఐపీఎల్ నుంచి వైదొలిగిన కగిసో రబాడా



గుజరాత్ టైటాన్స్ జట్టుకు చెందిన బౌలర్ కగిసో రబాడా ఐపీఎల్ నుంచి వైదొలిగాడు. వ్యక్తిగత కారణాల వల్ల ఈ సౌతాఫ్రికా పేసర్ స్వదేశం వెళ్లిపోయాడు. ఈ మేరకు గుజరాత్ టైటాన్స్ ఓ ప్రకటన విడుదల చేసింది. అయితే రబాడ స్వదేశం నుంచి ఎప్పుడు తిరిగి వస్తాడో, జట్టుతో ఎప్పుడు చేరుతాడో మాత్రం వెల్లడించలేదు. ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ ఆడిన రెండు మ్యాచ్‌ల్లో ఆడాడు రబాడా. ఈ రెండు మ్యాచ్‌లో రెండు వికెట్లు పడగొట్టాడు. పంజాబ్ కింగ్స్‌పై 1/41, ముంబయి ఇండియన్స్‌పై 1/42 బౌలింగ్ గణాంకాల్ని నమోదు చేశాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్‌లో రబాడకు అవకాశం రాలేదు. అతని స్థానంలో జట్టులోకొచ్చిన అర్షద్ ఖాన్ కీలకమైన విరాట్ కోహ్లీ వికెట్ తీశాడు. రబాడ గైర్హాజరీలో జెరాల్డ్ కొయెట్జీ (దక్షిణాఫ్రికా) లేదా ఆల్ రౌండర్ కరీమ్ జన్నత్ (అఫ్గానిస్తాన్)ను జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. అలాగే కివీస్ ఆల్ రౌండర్ గ్లెన్ ఫిలిప్ ఇంకా ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అతడిని జట్టులోకి తీసుకునే అవకాశాలు లేకపోలేదు. దక్షిణాఫ్రికా పేసర్ కగిసో రబాడాను గుజరాత్ టైటాన్స్ ఈ ఐపీఎల్ మెగా వేలంలో రూ.10.75 కోట్లకు కొనుగోలు చేసింది. ఐపీఎల్ కెరీర్‌లో రబాడాకు మంచి రికార్డు ఉంది. ఆడిన 82 మ్యాచ్‌ల్లో 22.29 యావరేజ్‌తో 119 వికెట్లు పడగొట్టాడు.ప్రస్తుతం పాయింట్ల పట్టికలో గుజరాత్ టైటాన్స్ నాలుగో స్థానంలో ఉంది. మూడు మ్యాచ్‌ల్లో రెండింట్లో గెలిచింది. మొదటిస్థానంలో పంజాబ్, రెండో ప్లేస్‌లో దిల్లీ, ఆ తర్వాతి స్థానాల్లో ఆర్సీబీ, గుజరాత్, కేకేఆర్, ముంబయి ఇండియన్స్, లఖ్‌నవూ, చెన్నై, రాజస్థాన్, సన్ రైజర్స్ ఉన్నాయి. కాగా, గుజరాత్ టైటాన్స్ తన తదుపరి మ్యాచ్‌లో ఏప్రిల్ 6న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది. ఏప్రిల్ 9న రాజస్థాన్ రాయల్స్‌ను ఢీకొట్టనుంది.



## మే 24న నీరజ్ చోప్రా టోర్నీ

న్యూఢిల్లీ: స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా వచ్చే నెలలో స్వదేశీ అభిమానులను అలరించనున్నాడు. మే 24న హరియాణాలోని పంచకులలో అతడి పేరిటే జరిగే నీరజ్ చోప్రా క్లాసిక్ జావెలిన్ త్రో ఈవెంట్‌లో పోటీపడనున్నాడు. అటు ప్రపంచ అథ్లెటిక్స్ సంఘం కూడా ఈ ఎన్‌సీ క్లాసిక్‌ను గోల్డ్ కేటగిరీగా పేర్కొంది. దీంతో నీరజ్ ఈవెంట్‌ను సెప్టెంబరులో జరిగే వరల్డ్ చాంపియన్‌షిప్‌నకు అర్హత టోర్నీగా భావిస్తున్నారు. ఈ టోర్నీలో నీరజ్‌తో పాటు ఇతర ప్రపంచ జావెలిన్ త్రోయర్లు కూడా పాల్గొననున్నట్టు తెలుస్తోంది.

## ఫైనల్‌కు హితేష్

### ప్రపంచ బాక్సింగ్ కప్

జాతీయ చాంపియన్ హితేష్ బ్రెజిల్‌లో జరుగుతున్న ప్రపంచ బాక్సింగ్ కప్‌లో టైటిల్‌కు అడుగు దూరంలో నిలిచాడు. 70 కిలోల విభాగం బౌట్‌లో హితేష్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. సెమీఫైనల్లో హితేష్ 5-0తో ఫ్రాన్స్ బాక్సర్ మకాన్ ట్రవోర్‌ను చిత్తు చేశాడు. ఫైనల్ బౌట్‌లో ఇంగ్లండ్‌కు చెందిన ఒదెల్ కమరతో హితేష్ తలపడనున్నాడు. మిగతా బాక్సర్లలో జదుమని సింగ్ (50 కిలోలు), విశాల్ (90 కిలోలు), సచిన్ (60 కిలోలు) సెమీఫైనల్స్‌లో తమ ఓటమి పాలయ్యారు.



# బాలీవుడ్ సీనియర్ నటుడు మనోజ్ కుమార్ కన్నుమూత



బాలీవుడ్ సీనియర్ నటుడు, దర్శకుడు మనోజ్‌కుమార్ కన్నుమూశారు. ఆయన వయసు 87 సంవత్సరాలు. ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణానికి గల కారణం తెలియరాలేదు. మనోజ్ కుమార్ పలు విజయవంతమైన సినిమాల్లో నటించారు. 'పూరబ్ ఔర్ పాచిమ్', 'క్రాంతి', 'రోటీ, కపడా ఔర్ మకాన్' వంటి సినిమాలు ఆయనకు విశేషమైన గుర్తింపును తెచ్చిపెట్టాయి.దేశభక్తి చిత్రాల్లో ఎక్కువగా నటించడంతో ఆయనను 'భారత్ కుమార్' అని పిలుచుకునేవారు. ఒక జాతీయ చలనచిత్ర అవార్డు, ఏడు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు అందుకున్నారు. నటుడిగానే కాకుండా దర్శకుడిగా, స్క్రీన్ రైటర్‌గా, పాటల రచయితగా, ఎడిటర్‌గా భిన్న పార్శ్వాలు కలిగిన వ్యక్తిగా మనోజ్ కుమార్ పేరు సంపాదించుకున్నారు. 1992లో భారత ప్రభుత్వం ఆయనను పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది. అలాగే, 2015లో 'దాదాసాహెబ్ ఫాల్కే' అవార్డును అందుకున్నారు.



# బాలీవుడ్‌కు త్వరలోనే పూర్వ వైభవం

కొన్నేళ్లుగా బాలీవుడ్ తన ప్రాభవాన్ని కోల్పోతూ వస్తోంది. చెప్పుకోదగ్గ గొప్ప సినిమాలను బాలీవుడ్ అందించలేకపోతోంది. బాలీవుడ్ స్టార్లు కూడా పెద్ద హిట్లను సాధించలేక పోతున్నారు. ఇదే సమయంలో దక్షిణాది సినిమాలు ఉత్తరాదిని ఊపేస్తున్నాయి. ఈ క్రమంలో బాలీవుడ్ పై సొంత ఇండస్ట్రీలోని ప్రముఖులు కూడా విమర్శలు గుప్పిస్తున్నారు. తాజాగా టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ బాలీవుడ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. బాలీవుడ్ ఇప్పుడు ఇబ్బందులను ఎదుర్కొంటోందని... త్వరలోనే పూర్వ వైభవాన్ని సాధిస్తుందని చెప్పారు. దక్షిణాది సినిమాలకు ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా విశేష ఆదరణ లభిస్తోందని అన్నారు. తెలుగు సినీ పరిశ్రమ ఈ స్థాయికి చేరుకోవడం వెనుక ఎంతో మంది శ్రమ, కృషి ఉందని చెప్పారు. ఉత్తరాది ప్రేక్షకులు ఇప్పుడు మన సినిమాలను చూసేందుకు ఆసక్తి చూపుతున్నారని... ఒకానొక సమయంలో మన సినిమాలకు ఉత్తరాదిన సరైన గుర్తింపు ఉండేది కాదని అన్నారు. బాలీవుడ్ లో ఇప్పుడు ఒక లోటు ఏర్పడిందని... ఆ లోటును కొత్త దర్శకులు తీరుస్తారని చెప్పారు. కాకపోతే ఆ దర్శకులు ముంబైకి సంబంధం లేకుండా బయటివారే అయి ఉంటారని అనిపిస్తోందని అన్నారు.

# సూపర్ ఛాన్స్ కొట్టేసిన శివానీ



స్టార్ హీరో ఆర్. మాధవన్ ప్రధాన పాత్రలో ఫేమస్ సైంటిస్ట్, ఇంజనీర్ గోపాలస్వామి దొరైస్వామి నాయుడు బయోపిక్ తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ మూవీకి సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాలో ఓ కీలక పాత్ర కోసం టాలీవుడ్ సీనియర్ హీరో రాజశేఖర్ కూతురు శివానీ రాజశేఖర్ ను ఎంపిక చేసినట్టు తెలుస్తోంది.

జూన్ నుంచి శివానీ రాజశేఖర్ జీడీ నాయుడు మూవీ షూటింగ్ లో పాల్గొననున్నట్టు సమాచారం. ఈ సినిమాలో మాధవన్ తో కలిసి శివానీ స్క్రీన్ ను షేర్ చేసుకోనుంది. శివానీ గత సినిమాలను చూసిన దర్శకనిర్మాతలు ఈ పాత్రకు శివానీ అయితేనే న్యాయం చేస్తుందని భావించి ఆమెను ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. జీడీ నాయుడు బయోపిక్ లో శివానీ పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుందని, ఆమె కెరీర్లోనే ఈ సినిమా ఓ మైల్ స్టోన్ గా నిలుస్తుందని చెప్తున్నారు.ఎవడైతే నాకేంటి, సత్యమేవ జయతే, కల్కి సినిమాలకు నిర్మాతగా వ్యవహరించిన శివానీ తర్వాత 2 స్టేట్స్ మూవీతో హీరోయిన్ గా పరిచయమైన సంగతి తెలిసిందే. ఇప్పటికే తెలుగు, తమిళ భాషల్లో పలు సినిమాల్లో నటించి మెప్పించిన శివానీ ఇప్పుడు జీడీ నాయుడు బయోపిక్ లో మంచి ఛాన్స్ కొట్టేసింది. ఈ సినిమాకు కృష్ణకుమార్ రామకుమార్ దర్శకత్వం వహించనున్నారు.

ఇక గోపాలస్వామి దొరస్వామి నాయుడు కోయంబత్తూర్ లోని రైతు కుటుంబంలో పుట్టారు. ఆయన పెద్దగా చదువుకోకపోయినా ప్రయోగాలపై ఉన్న ఇంట్రెస్ట్ తో పలు రంగాల్లో తన సత్తా చాటి ఎన్నో గొప్ప ఆవిష్కరణలు చేశారు. ఇండియాలో ఎలక్ట్రిక్ మోటర్ ను కనిపెట్టింది ఈయనే. హోటల్ సర్వర్ గా కెరీర్ ను స్టార్ట్ చేసిన ఆయన ఎలక్ట్రిక్ ఫీల్డ్ లో విప్లవాన్ని సృష్టించారు. సొంతంగా ప్రయోగాలు చేస్తూ ఎన్నో ఆవిష్కరణలు చేసిన ఆయన్ను మిరాకిల్ మ్యాన్, ఎడిసన్ ఆఫ్ ఇండియా, వెల్త్ క్రియేటర్ ఆఫ్ కోయంబత్తూర్ అని పిలుచుకుంటూ ఉంటారు.ఇప్పుడు ఆయన బయోపిక్ ను తెరకెక్కిస్తుండగా అందులో మాధవన్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాడు. ఆల్రెడీ గతంలో రాకెట్రీ: ది నంబి ఎఫెక్ట్ సినిమా ద్వారా నంబి నారాయణన్ జీవితాన్ని తెరకెక్కించి అందులో నటించి ఆ సినిమాకు నేషనల్ అవార్డు అందుకున్న మాధవన్, ఇప్పుడు జీడీ నాయుడు బయోపిక్ లో నటిస్తున్నాడు. ఈ సినిమాలో ప్రియమణి, యోగిబాబు, జయరాం కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# బుచ్చిబాబుకు ప్రత్యేక బహుమతులు పంపిన రామ్ చరణ్



టాలీవుడ్ స్టార్ రామ్ చరణ్ 40వ ఏట అడుగుపెట్టారు. ఈ సందర్భంగా దర్శకుడు బుచ్చిబాబుకు చరణ్ ప్రత్యేక బహుమతులను పంపించారు. గిఫ్టులను పంపిస్తూ... ఒక లేఖను కూడా జోడించారు. 'బుచ్చి... హనుమాన్ చాలీసా నాకు జీవితంలో అత్యంత గొప్ప శక్తిని ఇచ్చింది. కఠిన సమయాల్లో సైతం హనుమాన్ పై నాకున్న నమ్మకం నన్ను నిలబెట్టింది. నేను 40వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఆ శక్తిలో కొంత నీతో షేర్ చేసుకోవాలనుకుంటున్నా. నా జీవితంలో నీకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. నీవు ఎప్పుడూ బాగుండాలి. దేవుడి దీవెనలు నీకు ఉండాలి. ఇది కేవలం గిఫ్ట్ మాత్రమే కాదు. నీ మీద మాకున్న ప్రేమను చాటుతుంది' అని లేఖలో చరణ్ పేర్కొన్నారు. ఈ మేరకు చరణ్, ఉపాసన ఇద్దరూ గిఫ్ట్ పంపారు. చరణ్ దంపతులు పంపిన గిఫ్ట్ పై బుచ్చిబాబు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ఇరాన్, కెనడా, హాంకాంగ్ లో వీరమల్లు!




పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తోన్న హరిహర వీరమల్లు రిలీజ్ తేదీ ప్రకటించిన సంగతి తెలిసిందే. మే 9న రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా స్పీడందు కున్నట్లు కనిపిస్తుంది. పవన్ కళ్యాణ్ పై కొంత షూటింగ్ మినహా టాకీ అంతా పూర్తయింది. ఈ నేపథ్యంలో పోస్ట్ ప్రొడక్షన్ కూడా పెద్దగా గ్యాప్ తీసుకోకుండానే మొదలు పెట్టారు. పీరియాడిక్ సోషియా ఫాంటసీ చిత్రం కావడంతో సీజీ ఎక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో పోస్ట్ ప్రొడక్షన్ పనులు మూడు దేశాల్లో జరుగుతున్నట్లు తెలిసింది. ఇరాన్, కెనడా, హాంకాంగ్ లో సీజీ పనులు జరుగుతున్నాయని యూనిట్ వర్గాల నుంచి తెలిసిందే. మూడు లోకేషన్లలో ఒకే కంపెనీకి ఈ బాధ్యతలు అప్పగించారట. ఒకో చోట ఏక కాలంలో ఒకేసారి సీజీ వీలుపడని నేపథ్యంలో వర్క్ ని ఇలా స్ప్లిట్ చేసినట్టు తెలుస్తోంది. అలాగే కొంత వర్క్ హైదరాబాద్ , చెన్నై స్టూడియోల్లో కూడా చేస్తున్నారుట. పవన్ కళ్యాణ్ సినిమాకి సంబంధించి ఇంతవరకూ ఏ సినిమాకు ఇన్ని దేశాల్లో సీజీ జరగలేదు. ఇప్పటి వరకూ ఆయన చేసిన చిత్రాలన్నీ రొటీన్ కమర్షియల్ చిత్రాలు కావడంతో ఆ ఛాన్స్ రాలేదు. వీరమల్లు పూర్తిగా పీరియాడిక్ స్టోరీ కావడంతో సీజీ కి ప్రాధాన్యత ఏర్పడింది. విజువల్ ఎఫెక్ట్స్ ఏ సినిమాకైనా కీలకం. యాక్షన్ సన్నివేశాల్లో సహజత్వాన్ని హైలైట్ చేసేది అదే. మరి వీరమల్లు లో యాక్షన్ సన్నివేశాలు ఎలాంటి అనుభూతిని పంచుతాయో చూడాలి. ఈ సినిమాకి ఇంకా పవన్ కళ్యాణ్ కొన్ని రోజులు డేట్లు ఇవ్వాల్సి ఉంది. ఆ పార్ట్ కి సంబంధించి షూటింగ్ పూర్తి చేయాలి. అవసరం మేర అక్కడా సీజీ వర్క్ ఉంటుంది. మరి పవన్ హెక్టిక్ షెడ్యూల్ నడుమ డేట్లు ఎప్పుడు కేటాయిస్తారో చూడాలి.

# 'ఎల్లమ్మ' కోసం వేణు బలగం ఫార్ములా



కమెడియన్‌గా మంచి పేరు తెచ్చుకున్నా ఆశించిన స్థాయిలో కమెడియన్‌గా గుర్తింపుని, సరైన అవకాశాల్ని వేణు దక్కించుకోలేకపోయాడు. అయితే నటుడిగా కన్నా %-%బలగం%-% సినిమాతో దర్శకుడిగా విశేషమైన గుర్తింపుతో పాటు ప్రేక్షకుల, విమర్శకుల ప్రశంసల్ని సొంతం చేసుకుని ప్రత్యేకతను చాటుకున్నాడు. ప్రియదర్శి, కావ్య కల్యాణ్‌రామ్, మురళీధర్‌గౌడ్ మినహా అంతా కొత్త వాళ్లతో వేణు తెరకెక్కించిన ఈ సినిమా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే.%వందకు పైగా ఇంటర్నేషనల్ అవార్డుల్ని దక్కించుకున్న ఈ సినిమాతో దర్శకుడిగా టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారిన %-%బలగం%-% వేణు ఈ మూవీ తరువాత మళ్లీ ఎలాంటి కథతో వస్తాడా? అని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న వేళ వేణు అందరిని సర్‌ప్రైజ్ చేస్తూ మరోసారి మట్టికథతో ఎల్లమ్మ%-% సినిమాని ప్రకటించడం తెలిసిందే. ముందు ఈ ప్రాజెక్ట్‌ని నేచురల్ స్టార్ నానితో చేయాలని ప్లాన్ చేశాడు. చర్చలు కూడా జరిగాయి. కానీ ఫైనల్‌గా ఈ ప్రాజెక్ట్ నుంచి నాని తప్పుకోవడంతో ఆ స్థానంలో నితిన్‌ని ఫైనల్ చేశారు.దిల్ రాజు అత్యంత భారీ స్థాయిలో నిర్మించడానికి రెడీ అవుతున్న ఈ ప్రాజెక్ట్ కోసం దర్శకుడు వేణు మళ్లీ %-%బలగం%-% ఫార్ములానే ఫాలోఅవుతున్నట్టుగా తెలుస్తోంది. %-%బలగం%-% సినిమా కోసం రంగస్థల కళాకారుల్ని తెరపైకి తీసుకొచ్చి శభాష్ అనిపించుకున్న వేణు %-%ఎల్లమ్మ%-% సినిమా కోసం కూడా ఇదే పంథాని అనుసరిస్తున్నట్టుగా తెలిసింది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ స్టేజ్‌లో ఉన్న ఈ ప్రాజెక్ట్ కోసం బలగం వేణు రంగస్థల కళాకారుల కోసం వేట మొదలుపెట్టినట్టుగా తెలిసిది.ఇప్పటికే తెలంగాణలోని పల్లెల్లో, నగరాల్లో పర్యటిస్తున్న వేణు సిరిసిల్ల, నిజామాబాద్‌లలోనూ పర్యటించాడట. ఇప్పటికే పలువురు రంగస్థల కళాకారుల్ని ఎంపిక చేసినట్టుగా తెలిసింది. వీరిని ప్రత్యేకంగా స్టేజ్ డ్రామాలు, వారి నటనను పరిశీలించాకే వేణు ఎంపిక చేసినట్టుగా చెబుతున్నారు. ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కాబోతోంది. రంగస్థల కళాకారులని తీసుకుని %-%బలగం%-%తో మ్యాజిక్ చేసిన వేణు మళ్లీ అదే ఫార్ములాతో %-%ఎల్లమ్మ%-%తోనూ అదే మ్యాజిక్‌ని రిపీట్ చేస్తాడా? అన్నది వేచి చూడాల్సిందే.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com